19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిర్భయమైన వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను
వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

శనివారం | 23-03-2024 | సంపుటి : 19 | సంచిక : 301 | పేజీలు : 10 | రూ॥ 6.00




# బీఆర్ఎస్ దే హవా!




## సైలెంట్ ఓటింగ్‌తో కాంగ్రెస్‌కు షాక్ తప్పదు

### మళ్లీ పల్లెల్లో కారుదే జోరు.

### రైతులు, ప్రజలంతా కేసీఆర్ నే కోరుకుంటున్నారు.

- కలవరపడుతున్న నేతల వల్లే బీఆర్ఎస్ నష్టపోయింది.
- తమపై తాము నమ్మకం లేని వాళ్ల వల్లే ఓటమి పాలైంది.
- వ్యతిరేక చానళ్ల అతి ప్రచారం నమ్మొద్దు.
- ప్రజల నాడి తెలుసుకోవడంలో బీఆర్ఎస్ నేతలు విఫలం.
- ఇప్పటికీ ప్రజల్లో బలంగా వున్నది కేసీఆరే.
- పార్లమెంటు ఎన్నికలలో మెజారిటీ సీట్లు బీఆర్ఎస్ కే.
- అనవసరమైన ఆలోచనలు చేయకండి.
- ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లండి.
- మీడియాతో మాట్లాడేప్పుడు నోరు దగ్గర పెట్టుకొని మాట్లాడండి.
- ఎవరో అసందర్భ ప్రేలాపనలు చేసే వారి మాటలు నమ్మకండి.
- మీకు మీరే పార్టీని చెడగొట్టకండి.
- కార్యకర్తలు బలంగా వున్నారు.
- కష్టపడేందుకు శ్రేణులున్నాయి.
- కార్యకర్తలకు దగ్గరకండి.
- బీజేపికి చోటే లేదు.

**హైదరాబాద్, నేటిధాత్రి:** ఓపిక లేని వాళ్లంతా ఒక దగ్గర చేర్చి నిలకడ ఆశించడం తప్పే అవుతుంది. ఇప్పుడు బిఆర్ఎస్‌లో అదే జరుగుతుంది. బిఆర్ఎస్‌ను బలోపేతం చేయాలంటే నాయకులను చేర్చుకుంటే చాలనుకున్నారు. ఐనోడిని, కానోడిని చేర్చుకున్నారు. తెలంగాణ కోసం గొంగలి పురుగునైనా ముద్దాడతామని చెప్పినట్లే,

మిగతా 10 లో

19 ANNIVERSARY YEAR

19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి
18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న
శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు,
శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు
మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్


# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES

Scan QR to hear and read this news in our Natidhatri

Saturday | 23-03-2024 | Vol: 19 | Issue: 301 | Pages :2 | Rs 6.00




# Not Congress..

# KCR lift the Gates..




Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888


## KCR political Strategy

- He is separating dirt water with fresh water
- He is finding out the empty ears of corn
- He is removing stones from rice
- He is just counting who will left the party
- He is assessing opportunistic leaders
- He also observing those who joined Congress in confusion
- He will give no chance to opportunistic leaders
- He redefining the political ethics
- This is the political strategy of KCR
- Nobody can understand his generalship

Hyderabad, Netidhathri :

Large amount of fresh water can become totally spoiled with small drop of poison. One drop of water may spoil bottle full fresh honey. We may purify water but it is not possible for us to make honey to regain its freshness. Exactly same thing happened in BRS. Understanding present situation KCR began to cleansing the dirt that entire party filled with. Just every household utilises water purifier to clean water, KCR also now began his efforts to cleaning up the party. He has been successfully keeps out the corrupted and opportunistic leaders from the party. It is not the greatness of the Congress party for the entries of BRS leaders into the party fold, but who eliminated by KCR, making their way into Congress. This is what really happening in the politics of Telangana. Such leaders can't understand the sacrifice made by KCR for the sake of Tealangana. They never change their opportunistic mindset. At present they may not

9

19 ANNIVERSARY 19th YEAR

www.netidhatri.com నిష్పక్షపాత వార్తల నిజరూపం నేటిధాత్రి Webportal YouTube

## 19 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 18 ఏళ్లు పూర్తి చేసుకొని 19 వసంతంలో అడుగిడుతున్న శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు

మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని విజ్ఞప్తి.

-ఎడిటర్

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి®

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES


## కేజ్రీవాల్ అరెస్ట్..దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు

### మాజీ సీఎం కేసీఆర్

**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు దేశ ప్రజాస్వామ్య చరిత్రలో మరో చీకటి రోజు అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ పేర్కొన్నారు. ప్రతిపక్షాన్ని నామరూపాలు లేకుండా చేయాలనే ఏకైక సంకల్పంతో బీజేపీ వ్యవహరిస్తోంది. మొన్న హేమంత్ సోరెన్, నిన్న కవిత, నేడు కేజ్రీవాల్ ఘటనలే నిదర్శనం అని కేసీఆర్ పేర్కొన్నారు. ఈడీ, సీబీఐ, ఐటీ సహా దర్యాప్తు సంస్థలను కేంద్రం పావులుగా వాడుకుంటోందని కేసీఆర్ ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యానికి గొడ్డలిపెట్టుగా పరిణమిస్తున్న కేంద్రం చర్యలను బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది. కేజ్రీవాల్ అరెస్ట్ రాజకీయ ప్రేరేపితమైన అరెస్ట్. అక్రమ కేసులను వెంటనే వెనక్కి తీసుకొని, అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని కేసీఆర్ డిమాండ్ చేశారు.


శనివారం | 23-03-2024 | సంపుటి : 19 | సంచిక : 301 | పేజీలు : 3 | రూ॥ 6.00


# కాంగ్రెస్‌లో కొత్త చిచ్చు రేపిన కార్పొరేషన్లు..



**హైదరాబాద్, నేటిధాత్రి:**
అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు దక్కని నేతలు.. పార్టీలో కీలకమైన నేతలకు ఆయా కార్పొరేషన్ పోస్టులను ఇవ్వాలని నిర్ణయించింది కాంగ్రెస్ పార్టీ. అందులో భాగంగా ఇటీవల దాదాపు 37 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు ఈ నియమాకాల నిర్ణయం ఒకవైపు పార్టీలో.. మరొవైపు ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమైన నేతల మధ్య చిచ్చు రాజేస్తోంది.

లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు దక్కని నేతలు.. పార్టీలో కీలకమైన నేతలకు ఆయా కార్పొరేషన్ పోస్టులను ఇవ్వాలని నిర్ణయించింది కాంగ్రెస్ పార్టీ. అందులో భాగంగా ఇటీవల దాదాపు 37 కార్పొరేషన్లకు చైర్మన్లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పుడు ఈ నియమాకాల నిర్ణయం ఒకవైపు పార్టీలో.. మరొవైపు ప్రభుత్వంలో ఉన్న ముఖ్యమైన నేతల మధ్య చిచ్చు రాజేస్తోంది. ప్రధానంగా తాము సూచించిన నేతలకు పదవులు దక్కలేదని, మరికొంత మంది తమను సంప్రదించకుండానే పోస్టులను భర్తీ చేస్తున్నారని గుర్రుగా ఉన్నారట.

నామినేటెడ్ పోస్టుల భర్తీ విషయంలో ప్రధానంగా మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్రుగా ఉన్నారట. ఉమ్మడి కరీంనగర్ విషయంలో తాను సూచించిన వ్యక్తులకు పదవులు ఇవ్వలేదని సీరియస్‌గా ఉన్నారట. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కేవలం మంత్రి శ్రీధర్‌బాబు మనుషులకే పోస్టులు దక్కాయని, తాను సూచించిన వారికి అవకాశం రాలేదని గుర్రుగా ఉన్నారట. కరీంనగర్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ(సుడా) చైర్మన్‌గా కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి నియామకంపై పొన్నం మరింత ఆగ్రహంగా ఉన్నారట. కరీంనగర్ లోక్ సభ ఇంచార్జ్‌గా ఉన్న తనను సంప్రదించకుండా భర్తీ చేయడంపై అసంతృప్తిగా ఉన్నారట.

- మెదక్ నుంచి వెంకట్రామిరెడ్డి
- నాగర్ కర్నూల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్





# మరో ఇద్దరు బీఆర్ఎస్ అభ్యర్థుల ఖరారు

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల్లో కచ్చితంగా గులాబీ జెండా పాతాల్సిందేనని భావిస్తున్న బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు వ్యూహ రచన చేస్తున్నారు. ఓ వైపు సిట్టింగ్ ఎంపీలు.. మరోవైపు ఎమ్మెల్యేలు, కీలక నేతలు కారు దిగి హస్తం, కాషాయ గూటికి వెళ్లిపోతున్న పరిస్థితిలో ఆచితూచి అభ్యర్థులను ఎంపిక చేస్తున్నారు. మరోవైపు అభ్యర్థుల దొరక్క బీఆర్ఎస్ నానా తిప్పలు పడాల్సి వచ్చింది. దీంతో ఎమ్మెల్యేలుగా ఓడిన, మాజీ మంత్రులను.. ఇతర పార్టీల నుంచి వచ్చిన.. అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఆశించి భంగపడిన నేతలకు టికెట్లు ఇచ్చే పనిలో బీఆర్ఎస్ నిమగ్నమైంది. ఇప్పటికే పలువురు ఎంపీ అభ్యర్థులను ప్రకటించిన బీఆర్ఎస్.. తాజాగా మరో రెండు పార్లమెంట్ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. నాగర్ కర్నల్ నుంచి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, మెదక్ నుంచి మాజీ ఐఏఎస్ అధికారి, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ వెంకట్రామిరెడ్డికి టిక్కెట్లు ఖరారు చేశారు. ఈ ఇద్దరిలో ఒకరు ఐపీఎస్‌గా.. మరొకరు ఐఏఎస్‌గా పనిచేసిన వారు. ఇద్దరూ వారి వారి వృత్తుల్లో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించుకున్నవారే. ప్రవీణ్ కుమార్ వీఆర్ఎస్ తీసుకుని రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. బీఎస్పీలో చేరిన ఆయన్ను తెలంగాణ అధ్యక్ష పదవి కూడా వరించింది. అయితే.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌తో పొత్తు విషయంలో నెలకొన్న విబేధాలతో బీఎస్పీకి రాజీనామా చేసి.. కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. మొదట్నుంచీ నాగర్‌కర్నూలు నుంచి పోటీచేయాలని భావించారు.. అనుకున్నట్లుగానే ఆయనకే టికెట్ దక్కింది. మెదక్ సీటు విషయానికొస్తే.. మొదట ఒంటేరు ప్రతాప్ రెడ్డిని ఫైనల్ చేసినట్లు వార్తలు వచ్చాయి. ఇక మిగిలింది అధికారిక ప్రకటనే అని కూడా టాక్ నడిచింది. ఒంటేరు స్థానంలో వెంకట్రామిరెడ్డిని ప్రకటించేసింది. ఉమ్మడి మెదక్ జిల్లాతో ఈయనకు మంచి సంబంధాలు ఉన్నాయి. ఉమ్మడి మెదక్‌కు కలెక్టర్‌గా, ఇంచార్జి కలెక్టర్‌గా కూడా పనిచేసిన అనుభవం ఉంది. దీంతోపాటు కేసీఆర్‌కు అత్యంత ఆప్తుడిగా కూడా ప్రత్యేక గుర్తింపు ఉంది. మరోవైపు.. వెంకట్రామిరెడ్డికి టికెట్ దక్కడంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు కీలక పాత్ర పోషించినట్లుగా తెలుస్తోంది. ఇదే స్థానం నుంచి బీజేపీ నుంచి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు పోటీ చేస్తుండగా.. కాంగ్రెస్ నుంచి ఎవరనే విషయం ఇంకా తేలలేదు. ఇప్పటి వరకూ అభ్యర్థుల జాబితా ఇలావుంది. చేవెళ్ల : కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాబాద్, వరంగల్ : డాక్టర్ కడియం కావ్య, మల్కాజ్‌గిరి : రాగిడి లక్ష్మారెడ్డి, ఆదిలాబాద్ : ఆత్రం సక్కు, జహీరాబాద్ : గాలి అనిల్ కుమార్, నిజామాబాద్ : బాజిరెడ్డి గోవర్ధన్, కరీంనగర్ : బోయినిపల్లి వినోద్ కుమార్, పెద్దపల్లి : కొప్పుల ఈశ్వర్, మహబూబ్ నగర్ : మన్నె శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మం : నామా నాగేశ్వరరావు, మహబూబాబాద్ : మాలోత్ కవిత, మెదక్ : వెంకట్రామిరెడ్డి నాగర్ కర్నూలు : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌లు పోటీ చేస్తున్నారు. నల్లగొండ,భువనగిరి,సికింద్రాబాద్, హైదరాబాద్ అభ్యర్థులను ఖరారు చేయాల్సి ఉంది.



# 'కవిత'ది అక్రమ అరెస్టు

## ఎంపీ "వద్దిరాజు రవిచంద్ర"


- "కవిత"పై తప్పుడు కేసు బనాయించి, అక్రమంగా అరెస్టు చేశారు.!
- "కవిత" బాధితురాలు, నిందితురాలు కాదు.!
- న్యాయవ్యవస్థపై సంపూర్ణ విశ్వాసముంది,కడిగిన ముత్యం మాదిరిగా "కవిత" బయటకు వస్తారు: ఎంపీ "రవిచంద్ర"

**"నేటిధాత్రి" న్యూఢిల్లీ :**
రాజ్యసభ సభ్యులు "వద్దిరాజు" ఢిల్లీలో శుక్రవారం ఎంపీలు నామ,కే.ఆర్.మన్నెలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)తప్పుడు కేసు బనాయించి అక్రమంగా అరెస్టు చేసిందని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఆవేదన వ్యక్తం చేశారు.కేసును టీవీ సీరియల్స్ మాదిరిగా రెండేళ్లు సాగదీసి ఎన్నికల వేళ ఇప్పుడు తెరపైకి తెచ్చారని ఈడీ వైఖరిని ఆయన నిశితంగా ఎండగట్టారు.ఎంపీ రవిచంద్ర శుక్రవారం ఢిల్లీలో లోకసభలో బీఆర్ఎస్ పక్ష నేత నామ నాగేశ్వరరావు, రాజ్యసభలో తన సహచర సభ్యులు కే.ఆర్.సురేష్ రెడ్డి,మహబూబ్ నగర్ లోకసభ సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ, ఈడీ 2004 నుండి 2014 వరకు కేవలం 200 కేసులు మాత్రమే నమోదు చేస్తే, 2014 నుండి ఈ 10 సంవత్సరాలలో 2954 పైగా కేసులు పెట్టిందని వివరించారు.

ఈ కేసుతో అసలు కవితకు ఎటువంటి సంబంధం లేదని,ఆమె బాధితురాలు మాత్రమే కానీ నిందితురాలు కాదని ఆయన స్పష్టం చేశారు.న్యాయవ్యవస్థపై తమకు సంపూర్ణ విశ్వాసం ఉందని, ధర్మం తప్పకుండా గెలుస్తుందని, కడిగిన ముత్యం మాదిరిగా కవిత ఈ కేసును బయటకు వస్తారని ఎంపీ రవిచంద్ర చెప్పారు.

# రేవంత్ భవిష్యత్తును ఊహించలేం

### కూనంనేని సంచలన వ్యాఖ్యలు..



**నేటిధాత్రి, డెస్క్ :**
లోక్ సభ ఎన్నికలు సమీపిస్తుండటంతో తెలంగాణలో రాజకీయాలు హీటెక్కుతున్నాయి.. ఇప్పటికే.. అధికారాన్ని చేజిక్కించుకుని జోరు మీదున్న కాంగ్రెస్ పార్టీ.. తెలంగాణలోని 17 స్థానాల్లో రెండంకెల స్థానాలను కైవసం చేసుకునేందుకు సన్నాహాలను ప్రారంభించింది. ఈ మేరకు ఆర్థిక బలం, బలగం ఉన్న నేతలకు టికెట్లను కేటాయిస్తోంది. ఈ క్రమంలోనే ఫస్ట్ లిస్టులో 4, మూడో లిస్టులో 5 పేర్లను ప్రకటించింది. అయితే, ఖమ్మం లోక్ సభ స్థానంలో పోటీచేసే అభ్యర్థిపై ఇంకా నిర్ణయం తీసుకోలేదు.. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీలో ఖమ్మం సీటు హాట్ టాపిక్‌గా మారింది.. పొంగులేటి శ్రీనివాసరెడ్డి సోదరుడు ప్రసాద్ రెడ్డి, భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని, తుమ్మల నాగేశ్వరరావు తనయుడు యుగంధర్ పోటీ పడుతున్నారు. అంతేకాకుండా.. వీ హనుమంతరావు లాంటి కాంగ్రెస్ సీనియర్ నేతలు కూడా ఖమ్మం టికెట్ ను ఆశిస్తున్నారు.. ఈ క్రమంలోనే.. పొత్తులో భాగంగా ఓ సీటును దక్కించుకున్న సీపీఐ పార్టీ ఖమ్మం సీటుపై మనసు పడింది. పొత్తులో భాగంగా ఖమ్మం లోక్ సభ సీటును తమకు కేటాయించాలంటూ కోరింది.. అది కుదరకపోతే.. వరంగల్ స్థానాన్ని అయినా తమకు కేటాయించాలంటూ డిమాండ్ చేస్తోంది.. ఈ క్రమంలోనే.. తెలంగాణలో సీపీఐకి ఎంపీ సీటు కేటాయించాలన్న.. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పార్లమెంట్ సీటు కాంగ్రెస్ ఇస్తుందని ఆశిస్తున్నామన్నారు. సీపీఐకి ఇవ్వాలా లేదా అనేది కాంగ్రెస్ విచక్షణ అంటూ పేర్కొన్నారు. ఒకవేళ ఇవ్వకపోతే ఏం చేయాలనేది ఆలోచిస్తామని కూనంనేని పేర్కొన్నారు. బీజేపీకి 400 సీట్లు వస్తే ఏ రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలు మిగలవంటూ సాంబశివరావు వ్యాఖ్యానించారు. ఇప్పటికే ఇండియా కూటమిలోని ఇద్దరు సీఎంల పని అయిపోయిందన్నారు. జార?ండ్, ఢిల్లీ సీఎంలని అరెస్ట్ చేశారంటూ పేర్కొన్నారు. ఇప్పుడే ఇలా ఉంటే.. రేవంత్ రెడ్డి భవిష్యత్తు కూడా ఊహించలేం అంటూ కూనంనేని సంచలన వ్యాఖ్యలు చేశారు.


## ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు




**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఆయన ఎన్నికను రద్దు చేయాలంటూ విజయా రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి విచారణ చేపట్టారు. పిటిషనర్ తరపున సుంకర నరేశ్ వాదనలు వినిపించారు. ఎన్నికల్లో ఓటర్లను దానం నాగేందర్ ప్రలోభపెట్టారని కోర్టుకు ఆయన తెలిపారు. డబ్బులు పంచడంతో పోలీసు స్టేషన్లలో కేసులు నమోదు అయ్యాయని చెప్పారు. ఆయన సతీమణి పేరు మీద ఉన్న ఆస్తుల వివరాలను నామినేషన్ పత్రాల్లో పేర్కొనలేదన్నారు. దీనిపై వివరణ ఇవ్వాలంటూ దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 18కి వాయిదా వేసింది.

## వీధి కుక్కల దాడిలో గాయపడిన చిన్నారి మృతి

**నిర్మల్, నేటిధాత్రి:**
నిర్మల్ జిల్లాలో 20 రోజుల క్రితం వీధి కుక్కల దాడిలో గాయపడిన శాన్వి తనువు చాలించింది. బిడ్డ బాగానే ఉందని అనుకుంటున్న సమయంలోనే చిన్నారి మృతి ఆ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని నింపింది. వివరాల్లోకి వెళ్తే.. నిర్మల్ జిల్లా పెంబి మండలంలోని తాటిగూడ గ్రామానికి చెందిన భూక్యా అమర్‌సింగ్-సరిత దంపతులకు కొడుకు (6), కూతురు శాన్వి (4) ఉన్నారు.





ఈ నెల 2న శాన్వి ఇంటి ఎదుట ఆడుకుంటుండగా వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేశాయి. కాగా, వెంటనే నిర్మల్‌కు తరలించి, వైద్యం చేయించారు. ఆరోగ్యం కుదుట పడడంతో రెండు రోజుల తర్వాత ఇంటికి తీసుకొచ్చారు. కాగా, శుక్రవారం ఉదయం మరోసారి పరిస్థితి విషమించడంతో నిర్మల్‌కు తరలించారు. వైద్యుల సూచన మేరకు హైదరాబాద్‌కు తరలిస్తుండగా, మార్గమధ్యంలోనే మృతి చెందింది.

# పంట నష్టం చెల్లించి రైతులను ఆదుకోవాలి

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి




**హైదరాబాద్, నేటిధాత్రి:**
ఇటీవల అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే పల్లా మీడియాతో మాట్లాడారు.

నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాల్లో అధికంగా పంట నష్టం జరిగింది. అకాల వర్షాలు వచ్చినప్పుడు, పంట నష్టం జరిగినప్పుడు ప్రభుత్వం వెంటనే స్పందించి క్షేత్ర పరిశీలన చేసి, రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా సీఎం, వ్యవసాయ శాఖ మంత్రి క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్లి రైతులకు భరోసా కల్పించాలి. కానీ ఇవాళ ఉన్న కాంగ్రెస్ పాలకులు.. ప్రతిపక్షాలను తిడుతున్నారు తప్ప.. వ్యవసాయం, రైతులను పట్టించుకోవడం లేదు. కనీసం వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు కూడా విజిట్‌కు వెళ్లలేదన్నారు.

### అధికారంలోకి వచ్చాక కూడా అబద్దాలు..

అబద్దాల పునాదుల మీద ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం.. అధికారంలోకి వచ్చాక కూడా అబద్దాలు కొనసాగిస్తున్నారు. చాలా దురదృష్టం. వారు చేయాల్సిన పని చేయకుండా ఏవేవో మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వం పంట నష్టం కింద రూ. పదివేలు ఇవ్వలేదని పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనిని చెప్పకపోవడం మంచిది కాదు. ఇప్పుడు అబద్దాలు మాట్లాడుతున్న తుమ్మల నాగేశ్వర్ రావు నాడు బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పనులను మెచ్చుకున్నారు. ఇవాళ రైతులకు చేయూతనివ్వాల్సింది పోయి గత ప్రభుత్వంపైకి నెపం నెట్టడం సరికాదన్నారు.

### నాడు కేసీఆర్ స్వయంగా పరిశీలించి..

నాటి వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి, మరో మంత్రి సబితా ఇంద్రారెడ్డి చేవెళ్ల, పరిగి వెళ్లి అకాల వర్షాలకు దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. రైతులకు భరోసా ఇచ్చి రూ. 151 కోట్లు విడుదల చేసి డబ్బులు చెల్లించాం. రెండోసారి నష్టం జరిగిందని చెప్పి సీఎం కేసీఆర్ స్వయంగా ఖమ్మం జిల్లా, మహబూబాబాద్, వరంగల్ జిల్లాలో, కరీంనగర్ జిల్లాలో పర్యటించారు. అప్పుడు కూడా పంట నష్టం కింద రూ. 10 వేలు ఇచ్చాం. ఆనాడు 3 వేల గ్రామాల్లో 2 లక్షల 79 వేల మంది రైతులకు 3 లక్షల 4 వేల ఎకరాలకు పంట నష్టం జరిగిందని అంచాన వేశారు. అందుకు సాయం రూ. 304 కోట్లు కావాలని చెప్పి జీవో నంబర్ 19ని విడుదల చేసింది. ఆ తర్వాత జీవో 24 ద్వారా రూ. 304 కోట్ల విడుదలకు బడ్జెట్ రీలిజ్ ఆర్డర్ ఇవ్వడం జరిగింది ఇది వాస్తవం అని పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం 2 లక్షల ఎకరాల్లో నష్టం జరిగింది. అంచాన వేసి వెంటనే బీఆర్వో రిలీజ్ చేయండి. రైతులకు భరోసాగా ఉండండి అని ఎమ్మెల్యే సూచించారు.


### వెంటనే రైతుబంధు విడుదల చేయండి..

రైతుబంధు కోసం 7 విడతల్లో రూ. 75 వేల కోట్లు ఇచ్చాం. ఆ నగదు అంతా రైతుల ఖాతాల్లో జమ అయింది. 8వ విడత కింద రూ. 7500 కోట్లు ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్ణయిస్తే.. కాంగ్రెస్ అడ్డుపడ్డది. ఇప్పటికీ చాలా మంది రైతులకు రైతుబంధు ఇవ్వలేదు. ఆ రైతుబంధు పైసలు ఎక్కడికి పోయాయి. రైతుబంధు పైసలతో కాంగ్రెస్ మంత్రులు లబ్ధి పొందారు. గత మూడు నెలలుగా 100 రోజుల్లో రూ. 16,500 కోట్లు అప్పులు తెచ్చారు. రైతుబంధు నిధులు రూ. 7,500 కోట్లు, రూ. 16,500 కలిపితే మొత్తం రూ. 24 వేల కోట్లు ఎక్కడికి పోయాయి. రైతుభరోసా కింద 15 వేలు ఇస్తామన్నారు. అది కూడా అమలు చేయలేదు. అది పక్కన పెడితే గత ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు ఇవ్వాలని రైతుల తరపున డిమాండ్ చేస్తున్నాం అని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
23-03-2024 శనివారం

## ప్రపంచంలోనే తొలిసారి.. సజీవ రోగికి పంది కిడ్నీ మార్పిడి

**వాషింగ్టన్, నేటిధాత్రి:**
ప్రపంచంలోనే తొలిసారి ఓ సజీవ రోగికి పంది కిడ్నీ మార్పిడి జరిగింది. అమెరికాలో జరిగిన ఈ సర్జరీ విజయవంతమైనట్లు అక్కడి వైద్యులు తెలిపారు. కిడ్నీ సమస్యతో బాధపడుతున్న ఓ రోగికి పంది కిడ్నీని అమర్చినట్లు మసాచుసెట్స్ దవాఖానా వెల్లడించింది. 62 ఏండ్ల రోగి రెండు కిడ్నీలు ఫెయిలవ్వటంతో శనివారం అతనికి పంది కిడ్నీని మార్పిడి చేశారు.



# నేటిధాత్రి కథనానికి స్పందన





**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలోని సమస్యపై మురికి కాలువలను శుభ్రం చేయండి అనే వార్త కథనం శుక్రవారం నేటిధాత్రి పత్రికలో ప్రచురితమైంది. ఈకథనానికి స్పందించి గ్రామప్రత్యేక అధికారి, ఎంపిడివో రాజేశ్వరి, గ్రామ కార్యదర్శి, పారిశుద్ధసిబ్బందితో కలిసి మురికి కాలువలను శుభ్రపరిచారు. ఈసందర్భంగా కాలనీ వాసులు తమ సమస్య పరిష్కరించేందుకు కృషిచేసిన పాత్రికేయులకు దన్యవాదములు తెలియజేశారు.

# ఐడీఏ బొల్లారంలో 90 కిలోల డ్రగ్స్ పట్టివేత



**హైదరాబాద్, నేటిధాత్రి:**
హైదరాబాద్‌లో మరోసారి భారీగా డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఇంటర్‌పోల్ సమాచారం మేరకు డ్రగ్ కంట్రోల్ అధికారులు నగర శివార్లలోని ఐడీఏ బొల్లారంలో ఉన్న పీఎస్ఎన్ మెడికేర్ కంపెనీలో తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా 90 కిలోల మెపిడ్రిన్‌ను సీజ్ చేశారు. దీనివిలువ దాదాపు రూ.9 కోట్ల వరకు ఉంటుందని చెప్పారు. బొల్లారం పరిధిలో గత పదేండ్లుగా డ్రగ్స్ దందా చేస్తున్న కస్తూరి రెడ్డి.. సిగరెట్ ప్యాకెట్ల మాటున విదేశాలకు డ్రగ్స్ తరలిస్తున్నట్లు గుర్తించారు. హైదరాబాద్‌లోనూ డ్రగ్స్ సరఫరా చేసినట్లు అనుమానిస్తున్నారు. ఈమేరకు కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అంత్యక్రియలకు ఆర్థిక సాయం



**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
జడ్చర్ల నియోజకవర్గం ఊరుకొండ మండలం ఊరుకొండపేట గ్రామానికి చెందిన సాకలి పెద్ద సాయిలు అనారోగ్యంతో గురువారం సాయంత్రం మరణించడం జరిగింది. బీజేపీ మండల నాయకుడు రేపని శ్రీను ద్వారా ఈ విషయం తెలుసుకున్న నాగర్ కర్నూల్ జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు ముచ్చర్ల జనార్దన్ రెడ్డి (ఎంజేర్ ) వారి మృతికి సంతాపం తెలిపి తక్షణ ఆర్థిక సహాయం 5000/- రూపాయలు బీజేపీ మరియు ఎంజేర్ ఊరుకోండ మండల యువసేన నాయకుల ద్వారా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఒర్సు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఆంజనేయులు, బిజేవైఎం అరవింద్, బాలస్వామి,అంజన్ రెడ్డి,సురేష్, శ్రీశైలం, గణేష్, ఆంజనేయులు(మాస్), సందీప్ కుమార్,బండి మల్లేష్,లక్ష్మణ్ కుమార్ గౌడ్,మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు అభిమన్యు రెడ్డి ఆర్థిక సాయం

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలంలోని రాఘవపూర్ గ్రామపంచాయతీలోని హన్మండ్లతండాకు చెందిన దేగావత్ బావు సింగ్(70) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బి ఆర్ ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్, డిప్యూటీ సర్పంచ్ చిరంజీవి, అభిమన్యు యువసేన సభ్యులు మల్లేష్, లచ్చిరాం, హరిచందర్, లచ్చిరాం,



మంజ్యా, జహంగీర్, శంకర్ బి ఆర్ ఎస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు తైబజార్ వేలం



**నిజాంపేట: నేటి దాత్రి:**
నిజాంపేట మండల కేంద్రం లో శనివారం నాడు ఉదయం 10 గంటలకు తైబజార్ వేలం పాట వెయ్యడం జరుగుతుందని గ్రామ కార్యదర్శి నర్సింలు అన్నారు. ఈ కార్యక్రమం గ్రామ ప్రత్యేక అధికారి సురేష్ కుమార్ ఆధ్వర్యం లో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ వేలం పాటలో పాల్గొనే వారు ముందుగా సెక్యూరిటీ కింద 10 వేల రూపాయలు డిపాజిట్ చేయాలన్నారు. ఏప్రిల్ 1 వతేది నుండి 2025 సంవత్సరం మార్చ్ 31 తేదీ వరకు తైబజార్ కొనసాగుతుందన్నారు. ఈ అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామ పంచాయతీ నిబంధనలకు లోబడి డబ్బులు వసూలు చేసుకోవాలన్నారు. వేలం లో పాల్గొనే వారికి స్థిరాస్తులు ఉండాలన్నారు. వాటిపై ఎలాంటి అప్పులు ఉండకూడదన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన టార్గెట్ కంటే తక్కువ వేలం లో పాట పడిన యెడల రద్దుచేసి మూడు సార్లు వేలం వెయ్యడం జరుగుతుందన్నారు.

## ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి




**రామడుగు, నేటిధాత్రి:**
కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రంలో ఉపాధిహామీ పనులను సందర్శించిన బికెయంయు రాష్ట్ర కార్యదర్శి సృజన్ కుమార్ కూలీలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ ఉపాధిహామీ కూలీలకు గత నాలుగు నెలలుగా బిల్లులు రాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని శ్రమకు తగిన ఫలితం లేకుండా పోతుందని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కొలతల ఆధారంగా పని చూడకుండా కూలీల వేతనాలు పెంచాలని, ఆధార్ లింక్ తో పని చేసిన డబ్బుల మెసేజ్ వస్తున్న ఖాతాల్లో డబ్బులు పడడం లేదని కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, గత పాలకుల నుండి కేంద్ర ప్రభుత్వం ఉపాధిహామీ బిల్లులను రాష్ట్ర ప్రభుత్వాలు ఇతర పనులకు మళ్లించడం వల్ల పని చేసిన పదిహేను రోజులకే బిల్లులు పడాల్సింది నెలలు పడుతుందని ఆరోపించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనచట్టం ప్రకారం ఉపాధిహామీ కూలీలకు రోజు వారీ కూలీ ఆరువందల రూపాయలు చెల్లించాలని, రెండువందల రోజుల పని కల్పించాలని, పని ప్రదేశాలు దూరంగా ఉంటే రవాణా ఖర్చులు ఇవ్వాలని, ఉపాధి కూలీలకు ఇండ్లు, ఇండ్లస్థలాలు ఇవ్వాలని, యాభైసం.లు నిండిన వారికి ఐదువేల రూపాయల పెన్షన్ ఇవ్వాలని, పనిగ్యారంటీ చట్టాన్ని అమలు చేయాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో గంటే రాజేశం, ఎగుర్ల మల్లేషం, కనకయ్య, ఐలయ్య, రాజవ్వ విజయ, లక్ష్మీ, లలిత, జ్యోతి, మాధవి, వనిత, శైలజ, రాజవ్వ, కనుకలక్ష్మీ, మల్లవ్వ, శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## గుల్లకోటలో బూత్ లెవల్ ఓటర్ అవగాహన కార్యక్రమం!!!

**➤ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించిన అధికారులు!!!**

**ఎండపల్లి నేటిదాత్రి:**
ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో విద్యార్థులు యువత సమూహమై ప్రతి ఒక్క ఓటరు ఓటు వేసేలా ఓటింగ్లో పాల్గొనేలా అవగాహన ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి మండల తహశీల్దార్ రవికాంత్ పాల్గొని, రాబోయే లోక్ సభ ఎన్నికలలో ప్రతి ఒక్కరు తన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచిస్తూ యువత గ్రామస్తుల ప్రజా ప్రతినిధులు అందరి భాగస్వామ్యంతో





ఓటర్ అవగాహన సమూహ ర్యాలీ నిర్వహించారు అందరూ ప్రతి ఒక్క ఓటు హక్కును వినియోగించుకోవాలని , ప్రతి ఒక్క ఓటరు ఓటింగ్లో పాల్గొనేలా ఓటింగ్ శాతం పెంచాలని ఓటర్లకి అవగాహన కల్పించాలని, బి ఎల్ వో లకు పలు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీఓ శ్రీనివాస్ మండల విద్యాశాఖ అధికారి బత్తుల భూమయ్య రెవెన్యూ పరిశీలకులు అన్వేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామచంద్రం గ్రామ పంచాయతీ కార్యదర్శి కుమార్ తాజా మాజీ సర్పంచ్ పొన్నం స్వరూప తిరుపతి ఎంపీటీసీ సభ్యులు గొల్లపల్లి శ్రీజ మల్లేశం బి ఎల్ ఓ లు భూసారపు భూలక్ష్మి పోడేటి సువర్ణ కొప్పుల పుష్పలత, మరియు ఉన్నత పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం మరియు యువకులు గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నల్లబెల్లి, నేటి ధాత్రి:**
మండలంలోని రేలకుంట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు జూలూరి కవితా సంతోష గౌడ్ దంపతుల కూతురు ఆద్య-ప్రశాంత్ గౌడుల వివాహ వేడుక ఆత్మకూర్ మండలం ఎన్ఎస్ఆర్ గార్డెన్స్ లో జరగగా వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి దంపతులిద్దరికీ శుభాకాంక్షలు తెలియజేశారు ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపల్లి మురలీధర్ రావు, మాజీ సర్పంచ్ సిద్దూరి రత్నాకర్ రావు, నాయకులు కిరణ్, సమ్మయ్య నాయక్, నాగేశ్వరరావు, మచ్చిక రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## అమ్మాపూర్ ఎంపీటీసీని పరామర్శించిన జడ్చర్ల ఎమ్మెల్యే


**మహబూబ్ నగర్ జిల్లా,నేటిధాత్రి:**
జడ్చర్ల నియోజకవర్గం నవాబుపేట మండలంలోని అమ్మాపుర్ ఎంపీటీసీ భాగ్యశ్రీ నరసింహులు గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ వి ఎస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు విషయం తెలుసుకున్న జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి శుక్రవారం రోజు ఎస్ వి ఎస్ ఆసుపత్రిలో ఆమెను పరామర్శించి ఆమె ఆరోగ్య యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు



ఎల్లవేళలా అండగా ఉంటానని ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి అన్నారు.

## డీకే అరుణమ్మను ఆశీర్వదించిన చిన్న జీయర్ స్వామి

**మహబూబ్ నగర్ జిల్లా, నేటిధాత్రి:**
రంగారెడ్డి జిల్లాలో ముచింతల్ లోని చిన్నజీయర్ స్వామి ఆశ్రమాన్ని సందర్శించారు బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు, మహబూబ్ నగర్ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణమ్మ. ముచ్చింతల ఆశ్రమంలోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఈ పార్లమెంట్ ఎన్నికల్లో తాను విజయం సాధించేలా.. ప్రముఖ శ్రీశ్రీశ్రీ త్రిదండి పీఠాధిపతి చిన్నజీయర్ స్వామి ఆశీస్సులు తీసుకున్నారు.



## రేగుబల్లి గ్రామంలో రాయపూడి ఏసురత్నం
## కుమారుడు రాయపూడి కళ్యాణ్ రోడ్డు ప్రమాదంలో అకాలమరణం

**భద్రాచలం, నేటిధాత్రి:**
ఈరోజు దుమ్ముగూడెం మండలం రేగుబల్లి గ్రామంలో రాయపూడి ఏసురత్నం కుమారుడు రాయపూడి కళ్యాణ్ రోడ్డు ప్రమాదంలో అకాలమరణం చెందినరు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం ఇచ్చాన భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తెల్లం సీతమ్మ, భద్రాచలం మండల అధ్యక్షులు అరికెల తిరుపతరావు, దుమ్ముగూడెం మండల అధ్యక్షులు అన్నెం సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షులు రత్నం రమాకాంత్, డైరెక్టర్ కాలవ పూర్ణయ్య, ప్రచార కమిటీ





అధ్యక్షులు దామర్ల శ్రీనివాసులు, రాయపూడి అనిల్ పోడియం సుబ్బారావు, యూత్ అధ్యక్షులు గాడి విజయ్, ఉపాధ్యక్షులు పుల్లగిరి నాగేంద్ర, గాడి రాజేష్ తదితరులు పాల్గొన్నారు...

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాధవరం కాంతారావు



**కూకట్పల్లి, నేటిధాత్రి:** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు,కూకట్పల్లి అసెంబ్లీ కో-క న్వీనర్ శ్రీ రవి కుమార్ గౌడ్ వారి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరు లను ఆశీర్వ దించిన కూకట్పల్లి అసెంబ్లీ బిజెపి ఇంచార్జిమాధవరం కాంతారా వు. ఈ కార్యక్రమంలో బిజెపి శ్రేణులు వినోద్ గౌడ్,సూరిబాబు,గోపి తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణిలో వెలువడిన ఎక్స్ టర్నల్ జాబ్ నోటిఫికేషన్

**♦వెల్డర్ అభ్యర్థులకు అన్యాయం జరిగిందని ఆరోపణ**

**జైపూర్, నేటిధాత్రి:**
సింగరేణిలో నూతనంగా వెలువడిన ఎక్సటర్నల్ జాబ్ నోటిఫికేషన్ లో వెల్డర్ అభ్యర్థులకు తీవ్రమైన అన్యాయం జరిగి ఒదని ఐటిఐ లో వెల్డర్ కోర్స్ పూర్తిచేసి ఉద్యోగం కోసం ఎదురుచూస్తున్న అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధితులలో ఒకరైన జైపూర్ మండలం కాన్కూర్ వాసి గుడుగుల సాగర్ అభ్యర్థుల తరఫున మాట్లాడుతూ ఎక్సటర్నల్ జాబ్ నోటిఫికేషన్ లో ఒక్క వెల్డర్ పోస్ట్ కూడా కేటాయించలేదని, వెల్డర్ పోస్ట్ లు లేకుండా సింగరేణి చరిత్రలో మునుపెన్నడు నోటిఫికేషన్ విడుదల కాలేదని, ఇదే మొదటిసారని వాపోతున్నారు. గత ప్రభుత్వంలో సంవత్సరాల తరబడి నోటిఫికేషన్ విడుదల కాక నిరుద్యోగంతో కుటుం బాలు గడవక ఆర్థికంగా మానసికంగా ఎన్నో ఇబ్బందులకు గురయ్యామని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా మా కష్టాలు తీరి ఉద్యోగాలు దొరుకుతాయని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న మాకు నిరాశే మిగిలిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మా కష్టాలను గుర్తించి సింగరేణి యాజమాన్యం, ప్రభుత్వ అధికార యంత్రాంగం, ప్రజా ప్రతినిధులు జోక్యం చేసుకొని వెల్డర్ పోస్టులు కేటాయించాలని కోరుకుంటున్నారు.



నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
23-03-2024 శనివారం


# ఏసీబీకి చిక్కిన సబ్ రిజిస్ట్రార్ తస్లీమా

**మహబూబాబాద్ , నేటిధాత్రి:**
మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారుల దాడులు నిర్వహించారు. రూ.19 వేల లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్గా సబ్ రిజిస్ట్రార్ తస్లీమా పట్టుబడ్డారు. వాటితో పాటు డాక్యుమెంట్ రైటర్ల నుంచి రూ.1,78,000 తీసుకున్న అమౌంట్ను ఏసీబీ అధికారులు స్వాధీనం




చేసుకున్నారు. కాగా, తస్లీమా ములుగు సబ్ రిజిస్ట్రార్గా గతంలో పనిచేశారు.

# ఎస్సి గురుకులాల్లో దరఖాస్తుల ఆహ్వానం

➤పరకాల బాలుర ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు


**పరకాల, నేటిధాత్రి:**
వరంగల్ రీజియన్లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని 6,7,8,9 తరగతుల్లోని బ్యాక్లాగ్ సీట్ల కోసం ఈనెల 23 వరకు దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా పరకాల బాలుర గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను కాలేజ్ ఆఫ్ ఎక్సలెన్స్ 8,9 తరగతుల్లో ప్రవేశాల కోసం ఈ నెల 23 లోగా దరఖాస్తులు చేసుకోవాల్సిందిగా అయన కోరారు.ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 21వ తేదీన ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని వెంకటేశ్వర్లు తెలిపారు. %ఞఞ్.ంఞతీవఱం.ఖఎ.ఱఅ% వెబ్ సైట్ ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.



# ఆ గ్రామంలో ఓ కారోబార్ నడిపిస్తున్న కథ

- ➤ఆ గ్రామంలో అతనిదే పెత్తనం
- ➤సమస్యల పైన స్పందించని పంచాయతీ కార్యదర్శి
- ➤పంచాయతీ కార్యదర్శి ఉన్న తనమాటే వినాలట తను చెప్పిందే వేదమట
- ➤కొన్ని యేండ్లు గా పాలకులు మారిన ప్రభుత్వాలు మారిన అభివృద్ధి కి నోచుకోని ఆ గ్రామం
- ➤అతడే ఆ గ్రామ అభివృద్ధి కి అడ్డు గోడన
- ➤దొంగ రసీదు పుస్తకాలతో ఇంటి పన్నుల వసూల్
- ➤పైసలన్ని నీళ్ల పాలేనా జిపి నిధులున్న రోడ్లు ఏవి మురికి కాలువలేవి
- ➤గ్రామ పంచాయతీ కి నిధులు వస్తున్నాయా వస్తే అభివృద్ధి ఏది
- ➤గ్రామంలో సమస్యలు ఉన్నాయంటే గ్రామస్తుల మీద దబాయింపులట
- ➤చనిపోయిన వారి పెన్షన్ లతో దాచా డంట పెద్ద మూట

**పరకాల, నేటిధాత్రి:**
హన్మకొండ జిల్లాలోని పరకాల నియోజకవర్గంలో గల ఓ మారుమూల గ్రామ అరి గోస కొన్ని యేండ్లుగా అభివృద్ధి కి నోచుకోని ఆ గ్రామంలో అతడే ఒక బాసు గా వ్యవహరిస్తున్నాడు.ప్రభుత్వాలు మారిన గాని తన వైఖరి మారడం లేదు ఆ గ్రామంలో ఏర్పడ్డ సమస్యలు తీర్చాలని అడిగితే ప్రజల మీద అతగాడి దబాయింపులట



మండల స్థాయి అధికారులు గ్రామ స్థాయి అధికారులకు ఇతగాడి ఆటలు కనపడటం లేదు ఎందుకో ఇంటి పన్నుల పేరుతో డబ్బులు బాగా సంపాదించడని ప్రజల మాటలు అసలు నిజ నిజాలు ఏంటో ఆధారాలతో నేటిధాత్రి డేగ కళ్ళతో కాపుకస్తుంది త్వరలో మీ ముందుకు తీసుకు వస్తుంది.

# చేనేత సహకార సంఘ ఎన్నికలకు మోక్షం ఎప్పుడో!

▶▶ఉమ్మడి జిల్లాలోని మాజీ లతో నడుపుతున్న సంఘాలు

**శాయంపేట నేటిధాత్రి:**
శాయంపేట మండల మండలంలో గల చేనేత సొసైటీకి ప్రత్యేక అధికారి ఉండాలి కానీ సహకార సంఘానికి అధికారి లేదు. ఇక్కడ మాజీలే పరిపాలిస్తూ సంఘాన్ని అభివృద్ధి లేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. చేనేత కార్మికులు ఇప్పటికైనా ప్రభుత్వంచేత స్థానిక ఎన్నికలు నిర్వహించి పద్మశాలి కులవృత్తిని పదిమందికి ఉపాధి కల్పించి చేనేత సొసైటీ అభివృద్ధి జరగాలి. తెలంగాణ రాక ముందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో శాయంపేట చేనేత సహకార సంఘం ఉత్తమ అవార్డు తీసుకుంది కానీ తెలంగాణ వచ్చిన తర్వాత జిల్లాలు వేరైనా చేనేత సొసైటీ ఎక్కడ చూసినా అభివృద్ధి క్షీణించింది. ఇప్పటికైనా ప్రభుత్వం చేనేత సహకారానికి చేయూతను ఇచ్చి చేనేత కుటుంబాలను




కాపాడాలని కార్మికులు కోరుతున్నారుచేనేత కార్మికులకు జీతాలు రాక దిక్కుతోచని స్థితిలో ఉండి నానా అవస్థలు పడుతూ కాల%శీ% గడుపుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చేనేతకుటుంబాలకు ఆసరాగా ఉండాలి. ఈ కార్యక్రమంలోసంఘనాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోసం ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన కలెక్టర్

**శాయంపేట, నేటిధాత్రి:**
హనుమకొండ జిల్లా శాయంపేట మండల భాగంగా ఎన్నికల కోసం బాలికల ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. ఎన్నికలు సరిపోవు గదులు, కరెంటు, నీటి వసతులు గురించి తెలుసుకున్నారు. బాలికల ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న ఆరవ తరగతి పిల్లలను పాఠ్య పుస్తకం చదివించడంతోపాటు, పాఠశాల సుందరీకరణ కోసం పెయింటింగ్ డిజైన్





చాలా అందంగా ఉందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచిత భోజనం రాధమ్మ పిల్లలకు పెట్టడం జరుగుతుంది దీనిని ఎమ్మార్వో, ఎంపీడీవో ప్రతిరోజు రుచి చూసి నాకు రిపోర్ట్ చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రైవేటు దీటుగా గవర్నమెంట్ స్కూల్లో డిజిటల్ క్లాసులు పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత గురించిజడ్.పి.హెచ్.ఎస్ బాలికలప్రధానోపాధ్యాయురాలు కలెక్టర్ తో సాంఘిక , గణితం బోధించే ఉపాధ్యాయుల కొరత ఉంది ఈ సంవత్సరం పిల్లలకు అన్యాయం జరగకుండా చూసుకోవడం జరిగింది పాఠశాల పై భాగంలో ఉన్న వాల్ శిథిలావస్థలో ఉందని తల్లిదండ్రులు చెప్పడంతో దీనిని వెంటనే రిపేర్ చేయించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఎమ్మార్వో ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# సి ఐ పై ఫోక్సో కేసు




**హసన్ పర్తి, నేటిధాత్రి:**
కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో గతంలో ఎస్సై గా పనిచేసి ప్రస్తుతం సీ ఐ గా భూపాలపల్లి జిల్లాలో పనిచేస్తున్న పోలీసు అధికారిపై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు అయినట్లు సమాచారం. 2022లో కేయూ పి ఎస్ లో ఎస్ ఐ గా విధులు నిర్వహిస్తున్న సమయంలో సదరు అధికారి స్టేషన్ పరిధిలో ఒక మహిళతో సన్నిహిత సంబంధాలు ఉన్నట్లు సమాచారం. ఈ విషయంలో మహిళ భర్త పోలీస్ కమిషనర్ కు ఫిర్యాదు చేయగా ఏ ఆర్ కు అటాచ్ చేసినట్లు తెలిసింది. అనంతరం సీ ఐ గా పదోన్నతి పొంది ఖమ్మం జిల్లాకు అటు నుంచి భూపాలపల్లి జిల్లాకు బదిలీపై వెళ్లిన సదరు అధికారి ఆ మహిళ తోనే సన్నిహిత సంబందం కొనసాగిస్తున్నట్లు సమాచారం. ఈ క్రమంలో సదరు మహిళ కూతురిపై కన్నేసిన పోలీస్ అధికారి అత్యాచార యత్నానికి పాల్పడినట్లు ఇటీవల కే యు పి ఎస్ లో మహిళా ఫిర్యాదు చేసినట్లు సమాచారం. విచారణ చేసిన కేయూ పోలీసులు గురువారం సదరు అధికారిపై అత్యాచారయత్నం ఫోక్స్ కేసు నమోదు చేసినట్లు తెలిసింది.

# ప్రపంచ జల దినోత్సవం

**హసన్ పర్తి, నేటిధాత్రి:**
సమస్త జీవకోటికి నీరే ఆధారం జలమే జీవనాధారం. నీరు లేనిదే సమస్త జీవ కోటికి మనుగడ లేదు. అసలు జీవ పరిణామం ప్రారంభమైందే సముద్ర గర్భంలో అనే విషయం తెలిసిందే. ఒకప్పుడు పుష్కలంగా లభించే మంచి నీటిని అభివృద్ధి పేరిట కలుషితం చేస్తున్నాం. అవసరానికి మించి నీటిని అన్ని రకాలుగావాడుతూ వాటిని వృథా చేస్తున్నాం. దీంతో సమీప భవిష్యత్తులో నీటి కోసం ముందు ముందు, వర్షాలు కురువక,యుద్ధాలు జరిగే రోజులు కూడా రానున్నాయనడంలో, ఎలాంటి సందేహమే లేదు అనడానికి ఆశ్చర్యమేమీ లేదంటే అతిశయోక్తి కాదేమో. ఈ పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతోనే ఐక్యారాజ్య సమితి 'ప్రపంచ జల దినోత్సవం' (వరల్డ్ వాటర్ డే) ను నిర్వహిస్తున్నది. ప్రతి సంవత్సరం మార్చి 22న దీనిని ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ప్రపంచంలో నేడు ప్రతి ముగ్గురిలో ఒకరికి శుద్ధమైన తాగునీరు దొరకడం లేదు దాదాపుగా2050 నాటికి భూమి మీద నివసిస్తున్న వారిలో సుమారు 5.7 బిలియన్ల (500 కోట్ల పైమాటే) మంది సంవత్సరానికి ఒక నెల పాటు నీటి కొరత ఎదుర్కొననున్నారని అంచనా మంచి నీటి సరఫరా, పారిశుధ్యం సక్రమంగా ఉంటే ప్రతి సంవత్సరం 3,60,000 వేల మంది శిశువుల ప్రాణాలను కాపాడుకోవచ్చు గ్లోబల్ వార్మింగ్ను పూర్వస్థాయి కంటే 1.5 డిగ్రీల సెల్సియస్కు పరిమితం చేస్తే వాతావరణ ప్రేరిత నీటి ఒత్తిడిని 50 శాతం వరకు తగ్గించవచ్చు గత దశాబ్దంలో 90 శాతానికి పైగా విపత్తులు తీవ్ర వాతావరణ పరిస్థితుల కారణంగానే తలెత్తాయి 2040 నాటికి ప్రపంచ వ్యాప్తంగా ఇంధన డిమాండ్ 25 శాతానికి, నీటి డిమాండ్ 50 శాతానికి పైగా పెరగనుందని అంచనా 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా అందరికీ నీరు, పారిశుధ్యం కల్పించాలని ఐరాస లక్ష్యంగా పెట్టుకుంది



2018-2028 దశాబ్దాన్ని (వాటర్ ఫర్ సస్టైనబుల్ డెవలప్మెంట్)గా ఐరాస జనరల్ అసెంబ్లీ ప్రకటించింది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న పాఠశాలలో సగానికంటే ఎక్కువ స్కూళ్లలో విద్యార్థులకు హ్యాండ్ వాషింగ్ సౌకర్యాలు లేవు. కనీసం చేతులు కడుక్కోవడానికి నీరు, సబ్బు కూడా అందుబాటులో లేని స్కూళ్లు చాలా ఉన్నాయి
అపరిశుభ్రమైన నీరు తాగి ప్రతి సంవత్సరం ప్రపంచ వ్యాప్తంగా 2,97,000 మంది (సుమారు రోజుకు 800)పిల్లలు అతిసారం బారినపడి చనిపోతున్నారు. సమస్త జీవకోటికి అవసరపడే జీవనాధారమైనటువంటి నీరు వర్షం రూపంలో కురవాలంటే అందరూ చెట్లను పెంచాలి. ఎండల్లో పక్షుల దాహార్తిని తీర్చడానికి తొట్లలో నీళ్లు ఉంచండి. పక్షుల దాహం తీర్చండి.

# దొంగలను దంచికొట్టిన తల్లీకూతుర్లు

- ♦తుపాకీ, కత్తి లాక్కోవడంతో.. పారిపోయిన దుండగులు
- ♦బేగంపేట్ జైన్నగర్లో కలకలం సృష్టించిన ఘటన
- ♦కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్న బేగంపేట్ పోలీసులు



**బేగంపేట్, నేటిధాత్రి:**
ఇద్దరు అగంతకులు ఓ ఇంట్లో చొరబడి తల్లీకూతుర్లను తుపాకి, కత్తితో బెదిరించి చోరీకి యత్నించిన ఘటన బేగంపేట్ పోలీస్స్టేషన్ పరిధిలోని జైన్నగర్లో కలకలం సృష్టించింది. స్థానికులు, బేగంపేట్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బేగంపేట్ జైన్ నగర్లో ఉంటున్న అమితామెహాల్ ఇంట్లోకి గురువారం రాత్రి సమయంలో ఒకరు హెల్మెట్, మరొకరు టోపీ, మాస్కు ధరించి కత్తి, తుపాకీతో ఇంట్లోకి చొరబడ్డారు. ఇంట్లో ఉన్న తల్లీకూతుర్లను బెదిరించి దాడి చేసి చోరీకి యత్నించారు. తల్లీకూతుర్లు దుండగులను ఎదిరించి తుపాకీ, కత్తి లాక్కున్నారు. వారితో బీభత్సంగా పోరాడారు. తల్లీకూతుర్ల దాడిని తట్టుకోలేక ఆ ఇద్దరు అగంతకులు అక్కడి నుంచి పారిపోయారు. అయితే పోలీసుల అదుపులో ఓ నిందితుడు ఉన్నట్లు తెలిసింది. నిందితులు తెలిసిన వారా..? లేక బయట నుంచి వచ్చిన దొంగలా..? అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.


# తుపాకీతో దుండగుల బెదిరింపులు బెదరక తిరగబడ్డ తల్లీకూతుళ్లు



**డేస్క్, నేటిధాత్రి:**
గుర్తు తెలియని అగంతకులు ఇంట్లోకి చొరబడి తుపాకీతో బెదిరింపులకు దిగాడు. తలకు హెల్మెట్, మాస్కులు ధరించి ఇంట్లోకి ప్రవేశించగా తల్లీ కూతుళ్లు దుండగుడితో వీరోచితంగా పోరాటం చేసి తరిమికొట్టారు. నిందితుడు దాడి చేస్తూ తప్పించుకునేందుకు ప్రయత్నించగా ఎంతో చాకచక్యంతో తుపాకీని లాక్కొని సైతం నిందితులను తరిమికొట్టారు. ఈ ఘటన హైదరాబాద్ బేగంపేటలోని రసూల్పుర జైన్కాలనీలో గురువారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. బేగంపేటలో తల్లీకూతుళ్లు ఇద్దరూ నివసిస్తున్నారు. దుండగుడు తలకు హెల్మెట్ పెట్టుకుని ఇంట్లోకి ప్రవేశించారు. ఆ తర్వాత బ్యాగులోని తుపాకీని తీసి బెదిరింపులకు పాల్పడ్డారు. దాంతో ఒక్కసారిగా తల్లీకూతుళ్లు ఇద్దరు షాక్కు గురయ్యారు. ఆ తర్వాత వెంటనే తేరుకొని అదును చూసి నిందితుల నుంచి నుంచి తుపాకీ లాక్కొని పట్టుకునేందుకు ప్రయత్నించారు. నిందితుడు దాడి చేసినా ఎక్కడా వెనక్కి తగ్గకుండా ఎదురొడ్డి నిలిచారు. ఆ తర్వాత నిందితులు తప్పించుకొని పారిపోయాడు. ఆ తర్వాత పోలీసులకు సమాచారం అందించగా.. సంఘటనా స్థలానికి చేరుకొని విచారించారు. ఘటనకు సంబంధించిన దృశ్యాలు సీసీ కెమెరాల్లో రికార్డయ్యాయి. పోలీసులు రంగ ప్రవేశం చేసి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరు దుండగులు యూపీకి చెందిన వ్యక్తులుగా గుర్తించారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నది.

# పండ్లు పూల మొక్కలు పెంచాలి

**నేటిధాత్రి కమలాపూర్,**
కమలాపూర్(హన్మకొండ)మండలం లోని కానిపర్తి,దేశరాజ్ పల్లి, కన్నూర్, గుండేడు,వంగపల్లి తదితర గ్రామాల్లో నర్సరీలను,అయా గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి బాబు పరిశీలించాడు.ప్రతి నర్సరీ వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలని,నూటికి నూరు శాతం జర్మినేషన్ వుండే విధంగా చూడాలని, పండ్లు,పూల మొక్కలతో పాటు రోడ్లకు ఇరు వైపుల నాటే మొక్కలు తప్పని సరిగా పెంచాలని,నర్సరీ వద్ద పెంచే మొక్కల వివరాలు తెలియచేయాలని, నర్సరీల వద్ద నైపుణ్యం వున్న వనసేవ



కుల ను ఏర్పాటు చేసుకొని పరిరక్షించాలని,పంచాయతి కార్యదర్శి క్షేత్ర సహాయకులు తప్పనిసరిగా పరిశీలించాలని కోరారు. ఈ కార్యక్రమాల ఎంపిడిఓ బాబు, ఎపిఓ రమేష్ బాబు,పంచాయతి కార్యదర్శులు,క్షేత్ర సహాయకులు,సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

# టీ వర్క్స్లో హార్డ్వేర్ మీటప్ పాల్గొన్న ఔత్సాహికులు



**సిటీబ్యూరో, నేటిధాత్రి:**
హార్డ్వేర్ రంగంలో ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు టీవర్క్స్లో హార్డ్వేర్ మీటప్ను నిర్వహించారు. 40కి పైగా ఔత్సా హికులు పాల్గొని తమ ఆలోచనలకు అనుగుణంగా ఏర్పాటు చేసిన నమూనాలను ప్రదర్శించారు. భౌతిక ఉత్పత్తుల నమూనాల తయారీ కేంద్రంగా ఉన్న టీ వర్క్స్ను ఔత్సాహికులను అందుబాటులో ఉంచి, వారి ఆలోచనలకు భౌతిక రూపం ఇచ్చిన ఆవిష్కరణలు చేసేందుకు హార్డ్వేర్

# గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం





**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** పెద్దపల్లి పార్లమెంటు టికెట్ గడ్డం వివేక్ వెంకటస్వామి తనయుడు గడ్డం వంశీకృష్ణకు కేటాయించడంతో కాంగ్రెస్ శ్రేణులు రామకృష్ణాపూర్ పట్టణంలోని సూపర్ బజార్ చౌరస్తాలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. రానున్న పెద్దపల్లి పార్లమెంటు సెగ్మెంట్ లో వంశీకృష్ణ గెలుపుకు కృషి చేస్తామని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. గడ్డం వంశీకృష్ణను పెద్దపల్లి పార్లమెంటు అభ్యర్థిగా ప్రకటించడంతో సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలుపుతున్నామని పార్టీ శ్రేణులు అన్నారు.

# బొల్లారంలో ఇసుక రీచ్ ను నిలిపివేయాలనీ గ్రామస్థుల ఆందోళన

**▶▶వేములవాడ రూరల్ తాసిల్దార్ కు వినతిపత్రం అందించిన గ్రామస్తులు**



**వేములవాడ రూరల్, నేటిధాత్రి:** ఇసుక రీచ్ తో తమకు ప్రమాదం పొంచి ఉందని వెంటనే ఇసుక తవ్వకాలను ఆపేయాలని తహసిల్దార్ కు వేములవాడ రూరల్ మండలం బొల్లారం గ్రామస్తులు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. బొల్లారం గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రిచ్ వల్ల గ్రామ చివర్లో ఉన్న ఇళ్లకు, హనుమాన్ ఆలయానికి ప్రమాదం ఉందని వెంటనే ఇసుక తవ్వకాలను ఆపేయాలని గ్రామస్తులు కోరారు. సైడ్ వాల్స్ కట్టే వరకు ఇసుక తీసుకుపోవడానికి అనుమతించకూడదని తాసిల్దారు కు వినతి పత్రం అందజేశారు. గతంలో కూడా చెక్ డ్యామ్ కూలిపోయి పంటలు ఇల్లు నష్టపోయామని గుర్తు చేశారు.

# పెండింగ్లో వున్నా స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చెయ్యాలి

**➤బి,ఈడి పూర్తి కావస్తున్న ఇంత వరకు మొదటి సంవత్సరం నిధులు కూడా విడుదల చెయ్యలేదు**

**➤ఏఐఎస్బి రాష్ట్ర కార్యదర్శి పుల్లని వేణు**



**చేర్యాల, నేటిధాత్రి:** పెండింగ్ లో వున్నా స్కాలర్షిప్స్, రియంబ ర్స్మెంట్ వెంటనే విడుదల చెయ్యాలని అఖిల భారత విద్యార్థి బ్లాక్ రాష్ట్ర కార్యదర్శి పుల్లని వేణు రాష్ట్ర ప్రభుత్వాన్ని శుక్రవారం డిమాండ్ చేశారు. చేర్యాల మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయం వద్ద విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... రాష్ట్రంలో గత ప్రభుత్వం నుంచి కొత్త ప్రభుత్వం మారిన విద్యార్థుల జీవితాలు మాత్రం మారలేదని, రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ కోట్ల బిల్లులు పెండింగ్లో ఉన్నాయని విద్యార్థుల జీవితాలతో ఆడుకోవడం సరికాదని అన్నారు. బీఈడీ, పీజీ విద్యార్థులకు రెండవ సంవత్సరం పూర్తిగా వస్తున్న మొదటి సంవత్సరం స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ ఇంతవరకు విడుదల కాకపోవడంతో కళాశాల యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వని పరిస్థితి ఉన్నందున భయభ్రాంతులకు లోనవుతున్నారు. విద్యార్థులు పై స్థాయి చదువులకు, ఉద్యోగాలకు వెళ్లడానికి ఇబ్బందులు ఎదురౌతయాని వారు అన్నారు. యాజమాన్యాలను గట్టిగా ప్రశ్నిస్తే స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ రాకపోవడం వల్ల పూర్తిగా విద్యాసంస్థలు దెబ్బతిన్నాయని అప్పులలో కూలిపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థులు, కళాశాల యాజమాన్యాలు అనేక రకాలుగా ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. చాలామంది విద్యార్థులు గ్రామాలలో పేద మధ్య, తరగతి విద్యార్థులు కావున వారు మధ్యలోనే చదువును ఆపేసే పరిస్థితి నెలకొంటూ ఉన్నదని ప్రభుత్వం విద్యార్థుల పట్ల, విద్యారంగం పట్ల సముకత చూపకుండా విద్యార్థుల భవిష్యత్తులను గాలికి వదిలేస్తుందని వారు అన్నారు. ఇప్పటికైనా ఈ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచన చేయాలని పెండింగ్లో ఉన్నటువంటి స్కాలర్షిప్, ఫీ జురియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చేర్యాల మండల అధ్యక్షుడు ఆత్మకూరు హరికృష్ణ, ఉపాధ్యక్షుడు ఎర్రోళ్ల అఖిల్, నంగి తిరుపతి, శ్రీనివాస్ తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

# పుర ప్రజలు ఆస్తిపన్నుపై మినహాయింపును ఉపయోగించుకోండి



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆస్థి పన్ను చెల్లింపు విషయంలో మినహాయింపు ఇచ్చిందని క్యాతనపల్లి పుర ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపాలిటీ కమిషనర్ మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలియజేశారు. జి.ఓ. ఆర్.టి నెం.101 ద్వారా తెలంగాణ ప్రభుత్వం 2022-23 ఆర్థిక సంవత్సరము వరకు బకాయి ఉన్నటువంటి ఆస్తి పన్ను ల వడ్డీ/ పెనాల్టీ ల పై 90% మాఫీ చేయటం జరిగిందని, ఈ నెల 31 వ తేదీ వరకు ముగుస్తున్నందున వెంటనే ఇట్టి అవకాశమును పుర, పట్టణ ప్రజలు వినియోగించుకోని ఆస్తి పన్నులు చెల్లింపు చేయాలని కోరారు. 2023-24 ఆర్థిక సంవత్సరం నకు సంబందించిన ఆస్తి పన్నులు ఈ నెల 31 లోపు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పడాలని కమీషనర్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర పురపాలక పరిపాలన శాఖ ఆదేశాల ప్రకారము భవన నిర్మాణ యజమానులు/ భవన నిర్మాణ బిల్డర్లు భవన నిర్మాణ నియమ నిబంధనల ప్రకారము ఇంటి లోపల ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# అంగన్వాడి సెంటర్ లో పోషణ పక్షం



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ ఏ జోన్ పోచమ్మ బస్తి అంగన్వాడి సెంటర్ లో శుక్రవారం పోషణ పక్షం నిర్వహించారు. అంగన్వాడి సూపర్వైజర్ సరిత పోషణ పక్షం సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం అన్న ప్రసన్న చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... చిన్నపిల్లలకు మంచి పౌష్టిక ఆహారం ఇవ్వాలని అన్నారు. ప్రతినెల అంగన్వాడి సెంటర్లో పిల్లల గ్రూప్ తప్పక చూపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ శారద, ఆశా వర్కర్ జ్యోతి, ఆయా లావణ్య, పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.


# అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**▶▶సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్.**



**చిట్యాల, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మండలంలో ఎవరైనా అనుమతి లేకుండా నవాబుపేట చలివాగు మరియు మానేరు వాగుల్లో అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు, అలాగే అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక వ్యవస్థను రూపొందించామని అలాగే అతిక్రమించిన వారిపై అవసరమైతే పీడీ యాక్ట్ చేసి కూడా పెడతామని అన్నారు గ్రామంలో ఉన్న ప్రజలు ఎవరైనా తమ దృష్టికి అక్రమంగా ఇసుక రవాణా చేస్తుండగా తెలిసిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరినారు,

# ప్రమాదకరమైన బావులను పూడ్చే దేప్పుడు ?



**నిజాంపేట్, నేటిదాత్రి:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో పాత బావులు ప్రమాదాన్ని తలపిస్తున్నాయి. ఈ మేరకు నస్కల్ గ్రామనికి చేరుకోవడంతో పాత బావి దర్శనమిస్తాది రోడ్డు పక్కనే ఉన్న ఈ పెద్దబావి వచ్చిపోయే వాహనాలకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. గ్రామానికి రాంపూర్ రోడ్ ఎంబడి మరో పాడుబడిన బావి మూలమలుపు ప్రాంతంలో ప్రమాదం కరంగా ఉంది. ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే కంట్రోల్ కాక అదుపుతప్పి ఆ బావిలో పడే అవకాశం ఉన్నది. అదేవిధంగా గ్రామంలోని చర్చి ఏరియాలో గాజు బావి ఉన్నది పశువులకు చిన్నపిల్లలకు ప్రమాదం జరిగే అవకాశం ఉన్నది. మరొక్క గాజు బావి ఇళ్లకు ఆనుకొని ఉన్నది ఇందులో కుక్కలు పందులు కోళ్లు పడి చనిపోయి వాటి దుర్వాసన ఇళ్లల్లోకి వ్యాపించి శ్వాస తీసుకోలేని స్థితిలో ఉంటుంది. ఈ నెల లో చిన్నపిల్లలు స్కూల్లో నుండి హాస్టల్లో నుండి ఇళ్లల్లోకి చేరుకుంటారు కాబట్టి ఆడుతూ పాడుతూ వెళ్లే క్రమంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది కాబట్టి సంబంధిత అధికారులు ఈ పాడుబడిన బావులు సందర్శించి పూడ్చే విధంగా చర్యలు చేపడతారని ప్రజలు కోరుకుంటున్నారు.

# నూజివీడు సీడ్స్ ఆధ్వర్యంలో బేతిగల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్లు పంపిణీ

**➤నూజివీడు ఆర్గనైజర్: చొప్పరి తిరుపతి..**






**వీణవంక,( కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:** వీణవంక మండల పరిధిలోని బేతిగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నూజివీడు కంపెనీ వారు 6 కంప్యూటర్లు పాఠశాలకు అందజేశారు. వీణవంక మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో కంప్యూటర్ల పంపిణీలో నూజివీడు కంపెనీ ఆఫీసర్లు గూడె శ్రీనివాసరావు డీజీఎం, సంజయ్ కులకర్ణి డిజీఎం, జగదీష్ డిజిఎం, దూడపాక రవి జూనియర్ మేనేజర్ నూజివీడు ఆర్గనైజర్ చొప్పరి తిరుపతి బేతిగల్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేస్తూ అనంతరం వారు మాట్లాడుతూ... మారుతున్న కాలానికి అనుకూలంగా కంప్యూటర్ విద్య అవసరమని విద్య రంగం డిజిటల్ విద్యావైపు నడుస్తున్న తరుణంలో సాంకేతిక పరిజ్ఞాన విద్యను విద్యార్థులకు అందించి దిశగా నూజివీడు కంపెనీ ప్రపంచ స్థాయిలో ముందు వరుసలో నిలుస్తుందని అలాగే విద్యార్థులు కూడా కంప్యూటర్ విద్యలో ఆరి తీరాలనే ఉద్దేశంతో వీణవంక మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో 26 కంప్యూటర్లను అందజేయడం జరిగింది . పాఠశాలకు కంప్యూటర్లు బహుకరించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూడం రాజమల్లు కంపెనీ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం కంపెనీ అధికారులను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు కంపెనీ ప్రతినిధులతో పాటుగా గ్రామ పెద్దలు మాసాడి మాధవరావు, మాజీ సర్పంచ్ గొట్టుముక్కల సంపత్ రావు,చొప్పరి సారయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



**చందుర్తి, నేటిదాత్రి:** చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నర్సింగపూర్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొబ్బల శంకర్, అనారోగ్యంతో మరణించిన పాకనటి చంద్రయ్య కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చందుర్తి జెడ్పిటి సభ్యులు నాగం కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ విగ్రహాన్ని దొంగిలించిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలి

**♦తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డేపల్లి సారంగపాణి**



**గణపురం నేటిధాత్రి:** హైదరాబాద్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాలోని జ్యోతి నగర్, దోబీ ఘాడ్ దగ్గర చాకలి ఐలమ్మ విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు ధ్వంసం చేసి ఐలమ్మ విగ్రహాన్ని దొంగలించడం చాలా హేయమైన చర్య అని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర వైస్ చైర్మన్ %ు% తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వడ్డేపల్లి సారంగపాణి అన్నారు . ఈ సందర్భంగా సారంగపాణి మాట్లాడుతూ .వీర తెలంగాణ పోరాటంలో క్రియాశీల ఉద్యమాన్ని నిర్వహించిన వీర వనిత తెలంగాణ తల్లిగా గుర్తించబడ్డ చాకలి ఐలమ్మ విగ్రహాన్ని దొంగలించిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి ఐలమ్మ విగ్రహాన్ని పునర్నిర్మాణం జరిపించాలని కోరారు. లేనియెడల అన్ని రజక సంఘాలను కలుపుకొని తెలంగాణ రజక సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాల మండలాల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని వారు డిమాండ్ చేశారు.

# ఇందారం ఎక్స్ రోడ్ సమీపంలో రోడ్డు ప్రమాదం



**జైపూర్, నేటిధాత్రి:** మంచిర్యాల చెన్నూరు రహదారిపై శుక్రవారం రోజున ఇందారం ఎక్స్ రోడ్ సమీపంలో ఆయిల్ ట్యాంకర్ లారీ కారును ఢీకొట్టడం జరిగింది. వివరాల్లోకి వెళితే మంచిర్యాల వైపు నుండి చెన్నూరు వైపు లారీ మరియు కారు ఒకదాని వెనుక ఒకటి ప్రయాణిస్తున్న సమయంలో ముందు వెళ్తున్న కారును లారీ ఢీకొనడం జరిగింది. ప్రమాదంలో ఎవరికి ప్రాణహానికి లేదని తెలిసింది. ప్రమాదంలో కారు నుజ్జు నుజ్జు అయింది. ఎప్పుడు ట్రాఫిక్ తో రద్దీగా ఉండే ఈ రహదారి విశాలంగా ఉండడానికి బదులుగా ఇరుగ్గా ఇబ్బందికరంగా ఉండటం, రోడ్డుకి ఇరువైపులా లైటింగ్ లేకపోవడం వల్లే తరచూ ఘోర ప్రమాదాలు జరుగుతున్నాయని వాహనదారులు వాపోతున్నారు.

# అన్నప్రాశన వేడుకలో మాజీ శాసనసభ్యులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి:** కరకగూడెం మండల పరిధిలోని తుమ్మలగూడెం గ్రామంలోని అంబోజు సుధాకర్ భాగ్య దంపతుల ముద్దుల కుమారుడు యువగన్ అన్న ప్రసన్న వేడుకలో పినపాక మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు హాజరై ఆ యొక్క కుమారుడికి అక్షంతలు వేసి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ తోలెం సారయ్య, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నిట్ట ప్రభాకర్,మధు,నవీన్ , వేమూరి రమేష్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఉపరితల గనని సందర్శించిన సింగరేణి ఎస్డి ఎం సుభాని



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** ఆర్థిక సంవత్సరానికి సాధించాల్సిన బొగ్గు ఉత్పత్తి, రవాణ లక్ష్యాలను సాధించడానికి గాను ఓఎస్డిగా నియమించిన ఎస్.డి ఎం.సుభాని మందమర్రి ఏరియా ను సందర్శించారు. మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఏ.మనోహర్, జి.ఎం (ఆర్ అండ్ డి) ఎస్.డి ఎం.సుభాని ఆర్కే ఓ.సి ని శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఈ ఆర్థిక సంవత్సరం మిగిలిన పని దినాలలో నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి , రవాణా లక్ష్య సాధనకు తీసుకోవలసిన చర్యలపై సంబంధిత ప్రాజెక్టు ఆఫీసర్లకు,మేనేజర్లకు, ఇతర అదికారులకు తగు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె.ఓ.సి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏం.గోవిందరావు, ఆర్.కె.ఓ.సి మేనేజర్, సుధీర్ జక్కులవార్, ఎం.శేఖర్ సీనియర్ సర్వే ఆఫీసర్, పి.మహేందర్ ప్రాజెక్ట్ ఇంజనీర్, కె.రామరాజు ఆర్కె.ఓ.సి సేఫ్టీ ఆఫీసర్, కే.కే ఓ.సి ప్రాజెక్టు ఆఫీసర్ రమేశ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ సూర్య నారాయణ రాజు పాల్గొన్నారు.

# కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి: బండి రమేష్



**కూకట్పల్లి, (నేటి ధాత్రి:** మల్కాజ్గిరి పార్ల మెంటు నియోజక వర్గం నుంచి గెలిచిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అ య్యారని అలాంటి మల్కాజ్గిరి పార్ల మెంటు సీటును మరోసారి గెలిపించి ముఖ్య మంత్రికి కానుకగా ఇవ్వాలని కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కార్యక ర్తలకు పిలుపుని చ్చారు. మల్కా జ్గిరి పార్లమెంటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి కార్యకర్తల సమా వేశం శుక్ర వారం బోయిన్పల్లిలోని జయలక్ష్మి గార్డెన్స్ లో జరిగింది. ఈ సమావేశం లో పాల్గొన్న బండి రమేష్ మాట్లాడు తూ తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి వేగంగా జరగాలంటే అభివృద్ధి కుం టుపడకుండా ఉండాలంటే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని మరింత బలపరచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన నెల రోజులో నే కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి 159 ఎకరాల కంటోన్మెంట్ భూమిని రా ష్ట్ర అవసరా లకు వినియోగించు కునేలా ఒప్పించడం గొప్ప విషయం అన్నా రు.ఎన్నికల ప్రణాళికలో భా గంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు హామీలను మూడు నెలల్లోనే అమ లు చేయడం గొప్ప విషయం అన్నారు. హైదరాబాద్ నగరం నాలుగు వై పులా విస్తరించాల్సి ఉందని అందు కోసం మల్కాజ్గిరి వైపు ఐటీ కంపెనీ లతోపాటు మల్టిలెవెల్ ఫ్లై ఓవర్లు మె ట్రో రైలు రావలసిన అవసరం ఉంద న్నారు. 38 లక్షల ఓటర్లు ఉన్నమ ల్కాజిగిరి పార్లమెంటు సీటు గెలవా లంటే కార్యకర్తలు అందరూ కలిసిక ట్టుగా కష్టపడి పనిచేయాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి అధికనిధులు కావా లంటే ఖచ్చితంగా రాష్ట్రం నుంచి ముందుగా గెలవాల్సిన సీటు మల్కాజ్గిరి అన్నారు. అలాగే పార్టీలో పనిచేసే కార్యకర్తలు అందరి ని గుర్తించి పార్టీ పరంగా ప్రభుత్వప రంగా తగిన గుర్తింపు నివ్వాలని రా ష్ట్ర నాయక త్వానికి బండిరమేష్ సూచించారు.

# ఎన్నికల సభలు సమావేశాల కు ముందస్తు అనుమతి తప్పనిసరి

- ఎస్సై మచ్చ సాంబమూర్తి
- శాంతి భద్రతల పరిరక్షణ పౌరులందరి బాధ్యత
- శాంతియుత వాతావరణం లో ఎన్నికల నిర్వహణకు పౌరులు సహకరించాలి

**గణపురం నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో 21 మార్చ్ శాంతియుత వాతావరణం లో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడానికి పౌరులు, రాజకీయ నాయకులు అందరూ పోలీసులకు సహకరించాలని గణపురం మండల ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. జూన్ 4వ తేదీ వరకు ఎన్నికల నియమావళి అమలులో ఉంటుందన్నారు. అప్పటివరకు ప్రభుత్వ కార్యాలయాల ఎదుట ఏలాంటి ధర్నాలు, నిరసనలు తెలుపకూడదని పేర్కొన్నారు. సెక్షన్ 144, 188 అమల్లో ఉంటుందని స్పష్టం చేశారు. ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు చేపడతామన్నారు. ఎన్నికల అధికారులు మోనిటరింగ్ చేస్తూ ఉంటారు కాబట్టి ప్రజలు పోలీసుల సూచనలు పాటించాలని కోరారు.

**ముందస్తు అనుమతి తప్పనిసరి**

రాజకీయ పార్టీల నాయకులు సభలు సమావేశాలు నిర్వహించుకోవడానికి ముందస్తు అనుమతి తప్పనిసరి పొందాలని ఎస్సై సాంబమూర్తి తెలిపారు. రిటర్నింగ్ అధికారికి దరఖాస్తు చేసుకుంటే ముందు దరఖాస్తు చేసుకున్న రాజకీయ పార్టీకి సమావేశాలకు అనుమతి ఇస్తామన్నారు. లేనియెడల సుమోటోగా కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు. సెంట్రల్ ఆర్మ్ ఫోర్సు తో పటిష్ట బందోబస్తు నిర్వహిస్తున్నట్లు ఈ సందర్భం గా ఎస్సై తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో బందోబస్తు **ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.**

**రెచ్చగొట్టే పోస్టలు పెట్టొద్దు**

రాజకీయ పార్టీల నాయకులు ఎక్స్( ట్విట్టర్ ), వాట్సప్ తదితర సామాజిక మాధ్యమాలలో రెచ్చగొట్టే పోస్టులను పెట్టకూడదని ఎస్సై సాంబమూర్తి సూచించారు. ప్రచారానికే సోషల్ మీడియాను పరిమితం చేసుకోవాలన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టే పోస్టలను అనుమతించొద్దన్నారు. గ్రూపు అడ్మిన్లు బాధ్యత తీసుకొని అనవసర మెసేజ్లపై నిఘా పెట్టాలన్నారు. వివాదాస్పద వ్యక్తులను గ్రూపు నుండి తొలగించాలని గ్రూప్ అడ్మిన్ లకు ఎస్సై సూచించారు.

**పెద్ద మొత్తంలో నగదు తరలించకూడదు**



పెద్ద మొత్తంలో నగదు తరలిస్తూ పట్టుబడి నష్టాలపాలు కాకూడదని సాధారణ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఎస్సై సాంబమూర్తి వెల్లడించారు. రూ. 50 వేలకు మించి తీసుకువెళ్తే విలువైన పత్రాలు ఎఫ్ ఎస్ సి,ఎస్ ఎస్ టి బృందాలకు చూపించాలన్నారు. ఆధారాలు లేని నగదును సీజ్ చేసి కలెక్టర్ ఆఫీసులో డిపాజిట్ చేస్తామన్నారు. 24 గంటల లోపు సంబంధిత విలువైన పత్రాలు చూపించి తిరిగి స్వాధీనం చేసుకోవచ్చని స్పష్టం చేశారు. పెళ్లిళ్లు, గృహప్రవేశాలకు నిర్వహించుకునె సామాన్య ప్రజలు నగదు తరలింపులో జాగ్రత్తలు వహించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు సహకరించాలని ఎస్సై కోరారు.

## పుట్టిన బిడ్డకు ముర్రిపాలు 6 నెలల వరకు తల్లిపాలనే తాగించాలి

➢జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు.

**చిట్యాల, నేటిధాత్రి:**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం లోని నైన్ పాక గ్రామంలోని హైస్కూల్లో శుక్రవారం రోజున పోషణ పక్వాడ ప్రోగ్రామును నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి నాగేశ్వరరావు సిడిపిఓ అవంతి హాజరై పోషణ్ పక్వాడ గురించి మరియు కిషోర బాలికలలో గర్భవతులు బాలింతలు పిల్లలలో పోషకాహార లోపాన్ని రక్తహీనతను లోబర్త్ వేటును తగ్గించుటకు తీసుకోవలసిన సమతుల హారము, వ్యక్తిగత శుభ్రత పరిసరాల పరిశుభ్రత త్రాగునీరు పెరటి తోటల పెంపకం ఆరోగ్య పరీక్షలు ప్రతినెల పిల్లలు తల్లులు బరువులు తీయించుకోవడం వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోవడం ప్రభుత్వ ఆస్పటల్ లో డెలివరీ చేయించుకోవడం డెలివరీ అయిన వెంటనే మొట్టమొదట వచ్చే ముర్రుపాలను పిల్లలకు పట్టించడం కేవలంఆరు నెలల వరకు తల్లిపాలు తాగించడం ఆరు నెలలు దాటిన



తర్వాత బాలమృతం తినిపించడం తోపాటు తల్లిపాలు కొనసాగించాలని వివరించారు, అలాగే మూడు సంవత్సరాలు దాటిన తర్వాత పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాలకు పంపాలని సూచించారు, ఈ కార్యక్రమంలో ముగ్గురు గర్భవతులకు శ్రీమంతాలు నలుగురు పిల్లలకు అక్షరాభ్యాసము చేయించి అందరితో ప్రతిజ్ఞ చేయించనైనది ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ సుభద్ర సుజాత హైమావతికరుణమెహర్ ఉనిసా చైల్డ్ లైన్ శైలజ స్కూల్ హెచ్ఎం ఊర్మిళ రెడ్డి పాఠశాల ఉపాధ్యాయులుఎం ఎస్ కె అనూష ఆశ వర్కర్స్ సాయి వేద, సుమలత, శోభ ,తల్లులు ఆయాలు మహిళలు హాజరైనారు.

## మృతురాలి భౌతిక కాయానికి నివాళులర్పించిన గోగుల రాణా ప్రతాపరెడ్డి



**నల్లబెల్లి, నేటిధాత్రి:**
మండలంలోని రాంపూర్ గ్రామానికి చెందిన బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బచ్చు వెంకటేశ్వరరావు తల్లి సుకపాలమ్మ అనారోగ్యంతో గురువారం రాత్రి మరణించగా విషయం తెలుసుకున్న నియోజకవర్గ చేరికల కమిటీ చైర్మన్ గోగుల రాణా ప్రతాపరెడ్డి మృతురాలి స్వగృహానికి చేరుకొని ఆమె పార్థివదేహంపై పూలమాలవేసి ఘన నివాళులర్పించారు అనంతరం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డి, ప్రధాన కార్యదర్శి తడుక వినయ్ గౌడ్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు మాలోత్ అనిల్, నాయకులు ఓదెల అశోక్, యాదగిరి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల గుండెచప్పుడు వినే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం

- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బిఆర్ఎస్ దే
- పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయం
- గల్ఫ్ కార్మికులకు అండగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**చందుర్తి, నేటిదాత్రి:**
పేద ప్రజల గుండెచప్పుడు వినే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు..శుక్రవారం చందుర్తి మండలం నర్సింగాపూర్ గ్రామంలో ప్రభుత్వ విప్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు అయిన నాటి నుండి నేటి వరకు బీఆర్ఎస్ పార్టీ వారు అనేక రకాలుగా దుష్ప్రచారం చేస్తున్నారన్నారు.. గత ప్రభుత్వంలో మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత వారికే చెల్లిందన్నారు.. 6 లక్షల కోట్ల అప్పు ఉన్నా సంక్షేమ పథకాల అమలుకు ఏమాత్రం వెనకడుగు వేయబమన్నారు.. దానికి నిదర్శనమే మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి 10 లక్షల వరకు పెంపు, గృహ జ్యోతి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, 500 కే సిలిండర్, ఇందిరమ్మ ఇండ్లు అమలు అన్నారు.. రైతు భరోసా పై ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేస్తుందని ఇప్పటివరకు 5 ఎకరా లోపు రైతు భరోసా ఇచ్చామన్నారు.. గత ప్రభుత్వం ఏప్రిల్ నాటికి రైతుబంధు ఇచ్చిందని కానీ ప్రస్తుత ప్రభుత్వం ముందుగానే రైతు భరోసా ఇస్తుందన్నారు.. గతంలో రైతులకు ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీ ఇదేనని మళ్లీ ప్రజాపాలనలో నేడు 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తున్నామన్నారు.. గత పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వం గల్ఫ్ కార్మికులను ఏమాత్రం పట్టించుకోలేదన్నారు.. కానీ నేడు మేనిఫెస్టోలో చెప్పినట్టుగా గల్ఫ్ లో ప్రమాదవ



శాత్తు మరణించిన వారికి 5 లక్షలు పరిహారం మొన్నటి రోజున మర్రిపల్లి, బావుసాయి పేట గ్రామాల్లో అందజేశామన్నారు.. ఒక్కరోజు కూడా అసెంబ్లీకి రాని కెసిఆర్ ఆరు నెలల్లో ప్రభుత్వం కూలిపోతుందని పిచ్చి మాటలు మాట్లాడుతున్నారన్నారు.. ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయకుండా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ఏర్పాటుకు తోడ్పాటు అందించారని అయిన వారికి బుద్ధిరావడం లేదన్నారు. రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం వారు డబ్బుతో గెలవాలని చూస్తున్నారన్నారు.. దానికి నిదర్శనమే మొన్నటి రోజున ప్రతిమ మల్టీప్లెక్స్ లో దొరికిన 6 కోట్ల 67 లక్షల రూపాయలన్నారు.. ఆ డబ్బు తనది కాదని తన బంధువులది కాదని ప్రమాణం చేసే దమ్ము వినోద్ కుమార్ కి ఉందా అని ప్రశ్నించారు... ఏ సర్వే చూసినా పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలు గెలుస్తుందని దాని జీర్ణించుకోలేక కాళేశ్వరం ప్రాజెక్టులో దోచుకున్న డబ్బుతో ఓట్లు కొనాలని బిఆర్ఎస్ చూస్తుందన్నారు.. తెలంగాణ ప్రజలు రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరిస్తూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి తోడ్పాటు అందిస్తారని అన్నారు..

# సంరక్షణ లేక కోడెల మృత్యువాత

**వేములవాడ, నేటిధాత్రి:**
కోడే మొక్కులకు వేములవాడ పుణ్యక్షేత్రం, ప్రసిద్ధి వీటి ద్వారా ఆలయానికి ఏటా 10 కోట్లకు పైగా ఆదాయం సమకూరుతుంది అయితే ఆ కోడెల సంరక్షణ మాత్రం అధికారులు గాలికి వదిలేశారు ఫలితంగా అవి తరచూ మృతి చెందుతున్నాయి తాజాగా గురువారం రెండు చనిపోగా మరో నాలుగు మృత్యువు తో పోరాడుతున్నాయి ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన కోడేలు తరచూ మృత్య వాత పడుతున్నాయి ఆలయ సమీపంలోని కట్టకింద ప్రాంతంలో తిప్పాపూర్ లో గోశాలలు ఉన్నాయి కట్టకింద గోషాలలో ఆలయంలో తిరిగే కోడేలు ఆవులను సంరక్షిస్తుంటారు తిప్పాపూర్ లో భక్తుల సమర్పించినవి ఉంటాయి వీటిని సంరక్షణ ఆలయ అధికారులు 50 లక్షల వరకు వెచ్చిస్తున్నారు తిప్పాపూర్ గోషాలలో ప్రస్తుతం దాదాపు 1000 ఉన్నాయి వాస్తవానికి ఇందులో 300 కోడేలను సంరక్షించిందుకే వసతులు ఉన్నాయి ఈ ఏడాది జనవరి ముందు వరకు భక్తుల సమర్పించిన వాటిని తెలంగాణ గోశాల ఫెడరేషన్ ద్వారా రాష్ట్రంలోని వివిధ గోశాలలకు ఆలయ అధికారులు అందజేసేవారు అయితే అవి పక్కదారి పడుతున్నాయి అనే ఆరోపణలు రావడంతో అప్పటినుంచి పంపిణీ చేయడం నిలిపివేశారు దీంతో వీటి సంఖ్య బాగా పెరిగింది వసతులు అంతంత మాత్రంగానే ఉండటంతో అనారోగ్యం పారిన పడే ప్రాణాలు కోల్పోతున్నాయి ప్రతిపాదన దశలోనే పంపిణీ రాజన్న కోడెలను గతంలో ఆలయ అధికారులు వేలం ద్వారా భక్తులకు అందజేసేవారు ఇలా తీసుకున్న వాటిని కబేలాలకు తరలిస్తునరన్న ఆరోపణలు రావడంతో వేలం వేయడం ఆపేశారు తర్వాత తెలంగాణ గోశాల ఫెడరేషన్ సంస్థ ద్వారా అనుమతులు పొందిన గోశాలలకు అందజేసేవారు ఈ ఏడాది జనవరిలో మహబూబాద్ జిల్లా తొర్రూరు మండలం దుబ్బ తండా లోని గోశాలకు 20 కోడలను ఇచ్చారు తనిఖీల సమయంలో వారు తరలిస్తున్న వ్యాన్ లో మాత్రం 24 కోడేలు పట్టుబట్టడంతో అనుమానాలు తవ్వించింది దీంతో అప్పటినుంచి ఇతర గోశాలలకు



పంపిణీ చేయడం లేదు అర్హులైన రైతులకు ఉచితంగా పంపిణీ నిర్ణయించి దేవదాయ శాఖ కమిషనర్ కు ప్రతిపాదన చేశారు దీనికి ఆమోదం లభించలేదు మరోవైపు వీటి సంఖ్య రోజురోజుకు పెరిగిపోతుంది వసతులు లేక సంరక్షణ భారంగా మారింది చాలావరకు ఎండలోనే ఉంటున్నాయి ఇప్పటికైనా ఆలయ అధికారులు స్పందించి సంరక్షణ చర్యలు చేపట్టాలని భక్తులు కోరుతున్నారు

## శ్రీ భవాని శంకర అన్నప్రసాద క్షేత్రంలో అన్నదాన కార్యక్రమం

**రామాయంపేట (మెదక్) నేటిధాత్రి:**
రామాయంపేట మండల పరిధి లోని గొల్లిపర్తి ఎక్స్ రోడ్ వద్ద,శ్రీ నాగభూషణ చారి,చారి ట్రబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ భవాని శంకర అన్న ప్రసాద వితరణ క్షేత్రంలో నేడు అన్న దాన కార్యక్రమం, నిర్వహించారు,ఈ కార్యక్రమం లో భాగంగా కోనాపూర్ గ్రామస్తులు బొమ్మెర ,నారాయణ లక్ష్మి దంపతుల కుమారుడు విద్యుత్ శాఖ లైన్మెన్ శ్రీనివాస్ తేజస్విని కుమార్తె గాయత్రి జన్మదిన,వేడుకలు ఘనంగా నిర్వహించారు, అనంతరం,శ్రీ భవాని శంకర అన్నదాత వితరణ క్షేత్రంలో అన్నదాన,కార్య క్రమం నిర్వహించారు,ఈ



కార్య క్రమానికి సాయి ప్రదీప్తి సమంత రాజేశం విద్యుత్ శాఖ సిబ్బంది చుట్టు పక్కల గ్రామస్తులు తదితరులు,పాల్గొని ఈ, అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## మృతురాలి కుటుంబానికి నఆర్థిక సాయం చేసిన ఆర్కే యువభారత్ ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్

**యాదాద్రి భువనగిరి జిల్లా, నేటిధాత్రి:**
యాదాద్రి భువనగిరి జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం అడ్డగూడూరు మండలం జానకిపురం గ్రామంలో గత కొద్దిరోజు క్రితం విద్యుత్ ఘాతంతో మరణించిన బోనాల లక్ష్మి కుటుంబ సభ్యులకు ఆర్కే యువభారత్ ఫౌండేషన్ చైర్మన్ కన్నెబోయిన రాము యాదవ్ సహకారంతో అడ్డగూడూరు మండల కన్వీనర్ మార్త రమేష్ ఆధ్వర్యంలో 5000 /- రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థిక సాయం చేసిన ఆర్కే యువభారత్ ఫౌండేషన్ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో గొడిశాల



నర్సయ్య గౌడ్ , మంటిపల్లి సతీష్ యాదవ్,కుతాటి నరేష్, ఖమ్మంపాటి శేఖర్ గౌడ్, నోముల యాదగిరి, అంబటి యాకన్న గౌడ్, తదితరులు పాల్గొన్నారు..

## కోటగుళ్లలో తెలంగాణ రీజినల్ కమాండెంట్ ప్రత్యేక పూజలు

**గణపురం, నేటిధాత్రి:**
గణపురం మండల కేంద్రంలో కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో గురువారం సాయంత్రం తెలంగాణ రీజినల్ కమాండెంట్ ఇసుకపల్లి రామశేషమూర్తి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు నరేష్ వారిని సాదరంగా ఆహ్వానించి అర్చన అభిషేకం నిర్వహించిన అనంతరం శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



## అంగరంగ వైభవంగా ముగిసిన శ్రీ నాగులమ్మ మహా జాతర

**మంగపేట, నేటిధాత్రి:**
మంగపేట మండలం లోని బ్రాహ్మణపల్లి గ్రామంలో మూడు రోజులుగా అంగరంగ వైభవంగా జరిగిన నాగులమ్మ జాతర నేటితో ముగిసింది లోక కళ్యాణం కోసం బాడిస రామ్మూర్తి స్వామి అగ్నిగుండంలో నడిచి సన్న సూదిలో ఉయ్యాల లో ఊగడం జరిగింది. అంగరంగ వైభవంగా జరిగిన శ్రీ నాగులమ్మ జాతరకు చుట్టుపక్కల గ్రామాలలోని ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని తమ మొక్కులను చెల్లించుకున్నారు.



## 5వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు



**మంచిర్యాల, నేటిధాత్రి:**
మందమర్రి కోల్డ్ బెల్ట్ ఏరియా లారీ ఓనర్స్ అసోసియేషన్ మరియు మంచిర్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలు 5వరోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా లారీ ఓనర్స్ మాట్లాడుతూ వ్యాపార,వాణిజ్య, పారిశ్రామిక, వస్తు మార్పిడి, మొదలగు రంగాలకు అవసరమైన రవాణా వ్యవస్థలో ముఖ్య భూమిక పోషించేటువంటి లారీ వాహనాలను ట్రాన్స్ పోర్టు వారు చిన్న చూపు చూస్తున్నారని, పెరిగిన ఇంధన ధరలు, సరిగా తెలియని లోడ్ తీసుకువెళ్లే దూరం, లారీ మరమత్తులు, డ్రైవర్ల క్లీనర్ల జీతభత్యాలు ఇలా ఎన్నో విషయాలు దృష్టిలో ఉంచుకోవాలని, ఎన్నో ట్రాఫిక్ కష్టాలను పడుతూ సరైన సమయానికి సరుకును అందించి వ్యాపారులకు వినియోగదారులకు మధ్య వారధిల పని చేసే లారీ వ్యవస్థని తక్కువగా చేసి చూడొద్దని, ఇప్పటికైనా మంచిర్యాల కోల్ ట్రాన్స్ పోర్ట్ వారు మొండి వైఖరిని వీడి మా అసోసియేషన్ యొక్క న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని లారీ ఓనర్స్ అసోసియేషన్ వారు కోరుకుంటున్నారు.

## రోడ్డు మరియు ఉపాధి హామీ పనులను పర్యవేక్షించిన ఎంపీడీవో

**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలోని పెగడపల్లి గ్రామంలో జరుగుతున్న రోడ్డు పనులను ఎంపీడీవో సత్య నారాయణ గౌడ్ సందర్శించారు. రోడ్డు పనులు వాడుతున్న సామాగ్రి గురించి అడిగి తెలుసుకుని, నాణ్యత లోపం లేకుండా సకాలంలో రోడ్డు పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం వెంకట్రావు పల్లి గ్రామ పంచాయతీలోని దుబ్బపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించారు. సరైన కొలతలు పాటించి పనిచేయాలని, వేసవికాలం దృష్టిలో ఉంచుకొని త్వరగా పనులు పూర్తి చేసుకుని వెళ్లాలని సూచించారు. మంచినీరు, నీడ కోసం టెంట్,




అత్యవసర సమయాల్లో అవసరమయ్యే ప్రథమ చికిత్స కిట్టు, ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యానా రాయణ గౌడ్, గ్రామపంచాయతీ సెక్రటరీలు మొదలైనవారు పాల్గొన్నారు.

# ఏది మంచి? ఏది చెడు?



పిండిపదార్థాలు ఆరోగ్యకరమైన పోషకాలే! శక్తిని సమకూర్చే శక్తి భాండాగారాలే! అయినా బరువు పెరుగుతామనే భయంతో తినడానికి వెనకాడుతూ ఉంటాం. అయితే ఏ పిండిపదార్థాలు మంచివో, ఏవి చెడ్డవో తెలుసుకుని మసలుకోవాలి.

పిండిపదార్థాలు ప్రధాన పోషకాలు. మనం రోజూ తీసుకునే ఆహారంలో 70% పిండిపదార్థాలే ఉంటాయి. జీర్ణవ్యవస్థ పిండిపదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం ఈ గ్లూకోజ్‌ను కణజాలం, కణాలు, అవయవాల శక్తి కోసం వినియోగిస్తుంది. అత్యంత ముఖ్యమైన, కీలకమైన పిండిపదార్థం గ్లూకోజ్. జీవరాశులన్నీ శక్తి కోసం వాడుకునే సులువైన చక్కెర (మోనోశాఖరైడ్) ఇది. పిండిపదార్థాలు శరీర బరువును కచ్చితంగా పెంచుతాయి. అయితే అనవసరమైన చెడు పిండిపదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ, అవసరమైన మంచి పిండిపదార్థాలను పరిమితంగా తీసుకునేవారికి ఈ సమస్య సహజం. కాబట్టి వాటిలో ఏవి మంచి, ఏవి చెడు? అనే విషయం మీద అవగాహన ఏర్పరుచుకోవాలి.

**పిండిపదార్థాలు లోపిస్తే?**

పిండిపదార్థాలు లోపిస్తే ఆ లోపం ఈ లక్షణాల ద్వారా బయల్పడుతుంది. అవేంటంటే....

నీరసం- నోటి దుర్వాసన

మలబద్ధకం

వాంతులు

తలనొప్పిజి

పోషకలోపం

**మంచి పిండిపదార్థాలు (కాంప్లెక్స్ కార్బ్స్)**

వీటిలోని రసాయన రూపం, పీచులను జీర్ణం చేసుకోవడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చుచేయవలసివస్తుంది. వీటి నుంచి అందే శక్తి శరీరానికి ఎక్కువ సమయంపాటు ఉపయోగపడుతుంది. మంచి పిండిపదార్థాలలో....

పోషకాలు, పీచు ఎక్కువ

గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ

తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండుతుంది

శరీరం శక్తిని ఖర్చు చేసుకునే వేగం (మెటబాలిజం) పెరుగుతుంది.

పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్, రొట్టెలు, తృణధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, చిలకడదుంపలు, తాజా పళ్లు ఈ కోవకు చెందినవి.

**చెడు పిండిపదార్థాలు (సింపుల్ కార్బొహైడ్రేట్స్)**

ఇవన్నీ పొట్టు తీసి, పాలిష్ చేసిన పదార్థాలు. వీటిలో సహజసిద్ధ పోషకాలు, పీచు తక్కువ. చెడు పిండిపదార్థాల్లో....

పీచు, పోషకాలు అతి స్వల్పం

గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ

క్యాలరీలు కొవ్వుగా మారతాయి

అత్యధిక గ్లూకోజ్ స్థాయిలు (నీరసం తెప్పిస్తాయి)

చాక్లెట్లు, తీపి పదార్థాలు, తీపి జోడించిన తృణధాన్యాలు, సోడాలు, శీతల పానీయాలు, పొట్టు తీసిన పిండ్లు ఈ కోవకు చెందినవి.

**మేలురకం పిండిపదార్థాలు వీటిలో...**

ఓట్స్‌తో తయారైన బిస్కెట్లు, నారింజ రసం, యాపిల్, కేరట్లు, టమేటాలు, ఎండుద్రాక్ష, ద్రాక్ష, అరటిపండ్లు

ఓట్‌మీల్: ఎక్కువ సమయంపాటు శక్తినిచ్చే నిలకడైన పిండిపదార్థం ఇది. నీళ్లు కలిపి తయారుచేసిన ఒక కప్పు ఓట్‌మీల్‌లో 159 క్యాలరీలు ఉంటాయి. 4 గ్రాములు పీచు, 6 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

యాపిల్: భోజనానికి, భోజనానికి మధ్య తీసుకోవలసిన ఈ అల్పాహార ఫలంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే 4 గ్రాముల పీచు, పెక్టిన్‌లు ఉంటాయి. మాంసకృత్తులు పుష్కలంగా ఉండే వేరుసెనగపప్పుతో తయారయ్యే వెన్నతో కలిపి తీసుకుంటే ప్రయోజనకరం.

చిలకడదుంపలు: ఇది నిజమైన 'సూపర్ ఫుడ్'. కప్పు చిలకడదుంప ముక్కల్లో 7 గ్రాముల పీచు, అత్యధిక విటమిన్ ఎ, సిలు, 4 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

మినుములు: ఒక కప్పు ఉడకబెట్టిన పొట్టు తీయని మినుముల్లో 15 గ్రాముల పీచు, అంతే పరిమాణంలో మాంసకృత్తులు ఉంటాయి. ఇంత పరిమాణంలో పోషకాలు మరే పదార్థంలోనూ ఉండవు.

టమేటాలు: వీటిలో విటమిన్లు, ఖనిజలవణాలు పుష్కలం. పీచుతో పాటు లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంటు కూడా వీటిలో ఉంటాయి.

## ఒక్కో రంగుకు ఒక్కో బెనిఫిట్ ఉందని తెలుసా!



ఆకర్షణీయమైన రంగులతో కూడిన పండ్లు, కూరగాయల్లో విలువైన పోషకాలుంటాయి. వాటిలో ఉండే ఫైటోకెమికల్స్‌ను బట్టి పండ్లు, కూరగాయలకు ఆయా రంగులు సమకూరతాయి. అయితే ఒక్కో రంగుకు కొన్ని నిర్దిష్టమైన ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అవేంటంటే...

ఆకుపచ్చ: ఈ రంగుతో కూడిన పండ్లు, కూరగాయలను తినడం వల్ల జీర్ణశక్తి, కాలేయ పనితీరు మెరుగవుతుంది. దంతాలు, ఎముకలు బలపడతాయి. రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. ఇందుకోసం సొర, బీర, బెండ కూరగాయలతో పాటు, జామ, అవకాడొ, ద్రాక్ష మొదలైన పండ్లు తినాలి.

పర్పుల్, నీలం: జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గుండె, రక్తనాళాలు, మూత్రాశయాల ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం ద్రాక్ష, చిలగడదుంప, క్యాబేజీ, బీట్‌రూట్ తినాలి.

ఎరుపు: గుండె బలపడుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. కణ ఉత్పత్తి పెరుగుతుంది. అ?ధిక రక్తపోటు తగ్గడంతో పాటు చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం రెడ్ క్యాప్సికం, టమాటా, పండు మిరప, చెర్రీ తినాలి.

పసుపు, నారింజ: కీళ్లు, కణజాలాలు, మృదులాస్థి మెరుగుపడతాయి. చర్మపు కొల్లాజెన్ వృద్ధి చెందుతుంది. ఇందుకోసం ఎల్లో క్యాప్సికం, ఆరెంజ్, ఎల్లో జుకినీ, అరటి, దోసపండు తినాలి.

తెలుపు, గోధుమ రంగు: పెద్దపేగులు, పొట్ట ఆరోగ్యం మెరుగవుతుంది. అల్సర్లు తగ్గుతాయి. అసిడిటీ అదుపులోకొస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి, ఉల్లి, బంగాళాదుంపలు, చామ దుంపలు తినాలి.

## చలికాలంలో ఈ ఆహారంతో ఆరోగ్యం పదిలం

చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటివి వేధిస్తుంటాయి. ఈ సీజన్‌లో అధిక కొవ్వు, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తీసుకుంటే ఊబకాయ ముప్పుతో పాటు పలు ఆరోగ్య సమస్యలు వెంటాడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం ఆపై పండగ సీజన్‌తో స్వీట్లు సహా ఇష్టమైన వంటకాలను అధికంగా తీసుకోవడం ద్వారా అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయని న్యూట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ మేఘనా పసి పేర్కొన్నారు. ఈ కాలంలో ఇంటిలో తయారుచేసిన స్వీట్స్‌ను పరిమితంగా తీసుకుంటే మేలని చెబుతున్నారు.

ఇంట్లో తయారుచేసుకునే స్వీట్స్‌లో రిఫైన్డ్ షుగర్స్, ఆర్టిఫిషియల్‌గా జోడించే పదార్ధాలు, ప్రిజర్వేటివ్‌లు ఉండకపోవడంతో ఆరోగ్యానికి హాని కలగదు. హైడ్రోజనేటెడ్ ఆయిల్స్‌ను కూడా దూరం పెట్టినట్టవుతుంది. ఇక రిఫైన్డ్ షుగర్‌కు బదులు తాజా పండ్ల రసం, డేట్స్, తేనె, బెల్లం వంటి ఇతర ఆరోగ్యకర



ప్రత్యామ్నాయాలను వాడాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఓట్స్ రబ్డి, యాపిల్ ప్యాన్‌కేక్స్, లౌకి హల్వా, యాపిల్ ఖీర్, డేట్స్, నట్స్ రోల్, అంజీర్ రోల్, రాగి లడ్డు వంటి స్వీట్స్ మేలని డాక్టర్ పసి చెప్పుకొచ్చారు.

మైదాకు ప్రత్యామ్నాయంగా మిల్లెట్ ఫ్లోర్, గోధుమ పిండిని వాడాలని ఫలితంగా ఫైబర్‌తో పాటు అదనంగా ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌ను జోడించవచ్చని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు ఆరోగ్యకర కొవ్వుల కోసం బాదం, జీడిపప్పు వంటి నట్స్ తీసుకోవాలి. పోషకాలతో కూడిన సమతులాహారాన్ని మితంగా తీసుకోవడం ద్వారా చలికాలంలో ఆరోగ్యకరంగా, రోజంతా చలాకీగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

## బరువు తగ్గడానికి ఇదొక సులువైన మార్గం!

మొలకెత్తిన విత్తనాల్లో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గాలనుకునేవారు ప్రతి రోజూ వీటిని తింటే మంచిది. వంద గ్రాముల మొలకెత్తిన గింజలు తింటే.. వంద కేలరీలు వస్తాయి. పైగా తిన్న ఈ ఆహారం సులువుగా జీర్ణం అవుతుంది. మొలకెత్తిన గింజల్ని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలం.

డయాబెటిస్ ఉండే వాళ్లు వీటిని తినొచ్చు.

కడుపులో ఎలాంటి సమస్య రాదు. మన దినచర్యలో భాగం చేసుకుంటే కొవ్వుపదార్థం పెరగదు.

శరీరంలో ఉండే టాక్సిన్స్‌ను పోగొట్టే గుణం వీటికి ఉంది. దీని వల్ల కడుపు శుభ్రం అవుతుంది. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

కంటికి సంబంధించిన సమస్యలు దరిచేరవు.

వీటిలో ఉండే సి విటమిన్ ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు



ఉపయోగపడుతుంది.

గర్భిణులు తినాల్సిన ముఖ్యమైన ఆహారం ఇది. బిడ్డకు శక్తి ఇవ్వటంతో పాటు గర్భిణి ఆరోగ్యానికెంతో మంచిది. విటమిన్- బి ఉండటం వల్ల చర్మం మృదువుగా తయారవుతుంది. యంగ్‌లుక్ ఉంటుంది.

## నీటిని ఇక తినొచ్చు.. ఆకట్టుకుంటున్న రెయిన్ డ్రాప్ కేక్..!



నీరు లేకుండా ప్రాణికోటి నిలువలేదు. అయితే ఇక నీటిని తాగడంతో పాటు తినడం కూడా కండ్లకు కట్టనుంది. జపనీస్ డెజర్ట్ ఈ అసాధారణ, సంప్రదాయేతర ఆవిష్కరణకు వేదిక కానుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలే కాకుండా నోరూరించే వినూత్న రుచులకూ జపనీయులు అబ్బురపరిచే ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. నీటి చుక్క తరహాలో ఉండే రెయిన్‌డ్రాప్ కేక్‌ను జపనీయులు తయారుచేస్తున్నారు.

రెయిన్‌డ్రాప్ షేప్‌లో ఈ కేక్ కనిపిస్తూ నోరూరిస్తుంది. అయితే నీటితో నిండిఉండే ఈ వినూత్న కేక్ ప్రస్తుతం నెట్టింట హాట్ డిబేట్‌కు కేంద్ర బిందువైంది. ఈ రెయిన్‌డ్రాప్ కేక్‌కు జపాన్ చెఫ్‌లు వినూత్న క్రియేటివ్ టచ్ ఇస్తున్నారు. జపాన్ భాషలో మిజు షింజెన్ మోచిగా పిలిచే ది వాటర్ కేక్‌ను దక్షిణ జపనీస్ ఆల్ప్స్‌లోని కైకోమా పర్వతం నుండి సేకరించిన నీటితో తయారు చేస్తారు.

ఆల్ప్స్ నుండి వచ్చే నీరు సహజంగా అద్భుత రుచి కలిగిఉంటుందని చెబుతారు. ఈ కేక్‌లో వాడే కీలక పదార్ధం జున్నును నీటితో మిక్స్ చేస్తారు. రోస్టెడ్ సోయాబీన్ ఫ్లోర్, షుగరీ సిరప్‌తో కలిపి రెయిన్‌డ్రాప్ కేక్‌ను సర్వ్ చేస్తారు. గ్లూటెన్ ఫ్రీ, లో క్యాలరీ డైట్‌ను జపాన్‌లో అధికంగా ఇష్టపడటంతో ఈ కేక్‌కు క్రేజీ డిమాండ్ నెలకొంది.

## ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!



ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెస్ట్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్థంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యాయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యాయమానికి ముందు స్నాక్ తినాలి.

ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

## ఉదయాన్నే ఖర్జూరం తింటే ఎన్ని ఉపయోగాలో..!



ఖర్జూరం బలవర్థకమైన ఆహారమనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే ఈ పండులోని పోషకాల నుంచి పరిపూర్ణ లాభం పొందాలంటే, వాటిని ఉదయాన్నే తినడం అలవాటు చేసుకోవాలి.

ఐరన్: ఖర్చూరాల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. అనీమియాను నివరించడంతో పాటు, శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా ఉండాలంటే ఖర్జూరాలు తింటూ ఉండాలి.

అలసట: పొద్దునే ఆవరించే అలసట, నిస్సత్తువలు దూరం కావాలంటే ఉదయాన్నే ఖర్జూరాలు తినాలి.

పోషకాలు: ఖర్జూరాల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారికి వీటితో ఫలితం ఉంటుంది.

ఎముకలు దృఢం: ఖర్జూరాల్లో విటమిన్ సితో పాటు, మెగ్నీషియం, క్యాల్షియం, ఫాస్ఫరస్ లాంటి ఎముకల దృఢత్వానికి తోడ్పడే పోషకాలన్నీ ఉంటాయి.

చెడు కొలెస్ట్రాల్: ఖర్జూరాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ మోతాదును తగ్గించడం ద్వారా గుండెకు రక్షణ కల్పిస్తాయి.




# Not Congress..

# KCR lift the Gates..

## KCR political Strategy



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

understand how much KCR believed them. The campaign made by Congress and BJP made the people along with these leaders to believe. Such leaders only now caused the party to sink. KCR won't come towards people; no appointments are given to any leader, at-least he is not interested to give value to his party leaders, such rigorous campaign made by those parties created some impact on people. KCR never responded to such incredible campaign made by BJP and Congress parties. He only replied with his work for such negative campaigns. He has done his best for every constituency and concerned leaders as per their requirements.

Really speaking no leader shall be in Hyderabad. They must confine to their constituency. When their presence is required then such leaders may visit Hyderabad. KCR never likes those leaders who always want to stay in the Capital and wanting of Chief Minister's appointment neglecting their own constituencies. Leaders still not understand that how politics can run without meeting with party leaders? Unfortunately such leaders missed this key point. With their indifferent attitude those leaders gradually distanced themselves from the people. MLAs not elected to neglect the welfare and growth of their constitution. Relinquishing the people just spending always in Hyderabad with party leaders can't be considered as responsible behaviour. KCR never tolerate such attitude of party leaders. If Pragati Bhavan always busy with party leaders and large number of people causes controversies and transform like Gandhi Bhavan. Now people are observing in keen the working nature of the Government. For every small thing, present Congress leadership rushing towards Delhi. They are not able to take decisions on their own. Such leadership never do justice either to the people or politics. They can create only news for media to publish in the way what they understood. Every day such press meets of such leaders became common. During KCR tenure such meeting were not conducted. In those days every day there was relentless discussions on water problem. Every second concentrated on the welfare of the poor. First preference had been given to mitigate farmers' plights. With these serious efforts 'Mission Kakatiya' came into limelight.

Total 48000 tanks in Telangana embellish with full of water. Water channels came into function in entire state. How these tanks filled with full water? Some BRS leaders unable to giver answer. Really it is astonishing those how such indifferent leaders continued in this party. They all had seen the process of filling all such tanks in the state. But they are unable to explain this happened? Because they did not study this engineering technique followed by engineers with the encouragement received from KCR. Such leaders either useful to party or people. They have not interested in welfare schemes for the people, but their only concentration is on either minister posts or party posts. What is Mission Bhagiratha? With this scheme every household in the state receiving sufficient drinking water. Farm lands getting sufficient water for cultivation. How the dried wells in the state now transformed with full of water? How the bore wells once in dried condition now able to provide sufficient water to crops? During united state, nobody knows when the power supply comes? Almost state suffered with long power cuts that made the life of all sections measurable. Especially students and farmers remain the victims for these power cuts. Kaleswaram Project came and gave plenty of water to Telangana. At a time area of cultivation increased abnormally. Rice production increased and transformed Telangana into 'Annapurna'. Once, fisheries industry in Telangana totally dependent on monsoon rains. Now how the state reached to the stage of exporting fishes? If any BRS leader has studied all these abnormal changes occurred in Telangana, their conscious never agrees to leave the party. Those leaders who had exhibited indifferent attitude towards growth, were also given chance by KCR to work along as per party ideology. At present there is no need to protect those leaders who want to leave KCR. For this reason only KCR lifted the gates. Those leaders, who have opportunistic attitude, resort to jump out of party towards Congress.

Really speaking KCR now scrutinising which leaders is ours and which are not and let them leave the party. But such leaders felt that, they themselves leaving the party. Among them those who got some recognition in party and who enjoyed the posts are there. But those still relay on KCR never want to change and decided to remain in the party. Those who want to raise BRS flag, still remain in the party. Such leaders still remain in large numbers in the party. Stagnated old water always goes out and new fresh water fills that gap. This is natural phenomenon. Now party needed fresh blood. When this new blood injected into the party, old blood automatically get removed. Take Congress as example. In these ten years of period opportunistic leaders left the party and those relay on party ideology remained in that party. Like that this is the right time to know about such dedicated leaders who remain in the party. Now BRS is opposition party in Assembly. It needs such leaders who have fighting nature. Those remain only for posts are really betrayers of the party. They act as coverts and time to time leak the internal information of the party. They never hesitate to sell the party plans. Now party high command decided to leave such leaders to jump out. Of course party leadership tried to prevent one or two trusted leaders from leaving the party. Now KCR won't bother about those leaders who want to leave. Those remain in the party during this trouble period are treated as trusted leaders.

Those don't understand this, can speak what they want. Leave those leaders who believe that BRS will drain soon. KCR never stops those leaders who requires their strong support to party have resort to jump. Those leaders who are in fear of their mistakes committed now searching for safe passage. BRS now won't require such opportunistic leaders. Still now who fight for the sake of party will remain as real soldiers and who left be treated as coward. Nobody will become as strong strategist like KCR. His political play will always remain others in utter confusion. The defeat of the party is not caused by the fault of party leadership. Selfish leaders only caused to bring party to this status. Now party needed young and fresh blood. Then only party will regain its previous grandeur.

Scan QR to hear and read this news in our Natidhatri




# బీఆర్ఎస్ దే హవా!

## సైలెంట్ ఓటింగ్‌తో కాంగ్రెస్‌కు షాక్ తప్పదు




## మళ్ళీ పల్లెల్లో కారుదే జోరు.

## రైతులు, ప్రజలంతా కేసిఆర్ నే కోరుకుంటున్నారు.

హైదరాబాద్, నేటిధాత్రి:

ఓపిక లేని వాళ్లంతా ఒక దగ్గర చేర్చి నిలకడ ఆశించడం తప్పే అవుతుంది. ఇప్పుడు బిఆర్ఎస్‌లో అదే జరుగుతుంది. బిఆర్ఎస్‌ను బలోపేతం చేయాలంటే నాయకులను చేర్చుకుంటే చాలనుకున్నారు. ఐనోడిని, కానోడిని చేర్చుకున్నారు. తెలంగాణ కోసం గొంగలి పురుగునైనా ముద్దాడతామని చెప్పినట్లే, తెలంగాణ పునర్నిర్మాణం కోసం అందర్నీ కారెక్కించుకున్నారు. కాకపోతే అవకాశవాదులను దరి చేర్చుకున్నారు. వారికి రాజకీయ పదువులిచ్చి అక్కున చేర్చుకున్నారు. అయినావారి మనసులో కారులో లేదని తెలుసుకోలేకపోయారు. కేసిఆర్ అంటే విశ్వాసం లేద గ్రహించలేకపోయారు. కేవలం భయం వున్నట్లు నటించారు. పదవుల కోసం నాటకాలు ఆడారు. పదువులు లేకపోతే వుండలేక, పార్టీ అదికారంలో లేకపోతే నిలువలేక వెళ్లిపోతున్నారు. దాన్ని చూసి మిగతా నాయకులు ఎందుకు భయపడుతున్నారో అ ర్థం కావడం లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే కేసిఆర్ నాయకుల విషయంలో ఏ తప్పు చేయలేదు. తెలంగాన అభివృద్ధికి ఆటంకాలు కలుగొద్దన్న ఒకే ఒక్క కారణంలో వచ్చిన వారందరనీ దరి చేర్చుకున్నారు. వారికి కూడా ప్రాధాన్యత కల్పించారు. కాని దానిని వాళ్లు నిలుపుకోలేదు. వెళ్లేవారు వెళ్లనివ్వండి.

వెళ్లే వాళ్లు వెళితే కారు ఖాళీ అవుతుందనేది భ్రమ. ఎందుకంటే తెలంగాణలో ప్రతి విషయంలో కేసిఆర్ వుండారు. ప్రతి అంశంలో కేసిఆర్ కనిపిస్తారు. తెలంగాణ రైతు కళ్లలో వున్నది కేసిఆరే. తెలంగాణకు ముందు రైతు ఎలా గొస పడ్డాడో..కేసిఆర్ పాలనలో పదేళ్లలో ఎంత సుఖపడ్డారో అందరకీ తెలుసు. ఆసరా పించన్లు అందుకున్న పెద్దవాళ్లకు తెలుసు. కేసిఆర్ గురించి అర్థం చేసుకోలేనిది కేవలం అవకాశవాదులే. వాళ్లకు తెలంగాణకు ప్రయోజనాల కన్నా, తమ వ్యక్తిగత రాజకీయాలే ప్రధానమయ్యాయి. వారికి వారి రాజకీయ భవిష్యతే ముఖ్యమైపోయింది. వాళ్లు త్యాగ ధనులు కాదు. త్యాగాల విలువ వారికి తెలియదు. అందుకే వెళ్తున్నారు. వాళ్లను చూసి ఇతరులు బెంబేలెత్తిపోవడం అన్నది సరైంది కాదు. ఒక్కమాటలో చెప్పాలంటే పిరికి వాళ్లే పార్టీలకు శాపం. వారు వున్నా, ఒక్కటే పోయినా ఒక్కటే. అవకాశవాదులు ఎప్పుడూ పార్టీలకు ప్రమాదమే..వాళ్లు ఎంత కాలం వున్నా పార్టీకి తీరని నష్టమే...వాళ్లంతా వ్యక్తిగత ప్రయోజనం కోసమే..అలాంటి వారిని చూపించి, వ్యతిరేక వర్గాలు కారు ఖాళీ అవుతుందంటారు. అది బిఆర్ఎస్ నేతలు నిజమని నమ్మడం కూడా వారి మూర్ఖత్వానికి నిదర్శం. ఎందుకంటే కేసిఆర్ లాంటి నాయకుడు మరొకరు తెలంగాణకు దొరకరు. పదేళ్ల కాలంలో కేసిఆర్ ఏ ఎమ్మెల్యేను పిలిపించుకొని క్లాసులు పీకింది లేదు. వారిపై ఎన్ని విమర్శలు వచ్చినా వెనకేసుకొచ్చాడు. వారిని కాపాడుకుంటూ వచ్చారు. ఆరోపణలు, విమర్శలను పట్టించుకోకుండా పని చేసుకొండని చెప్పాడే..కాని ఏనాడు ఎమ్మెల్యేలను మందలించినట్లు వార్తలులేవు. అంతకన్నా మంచి నాయకుడు ఎవరుంటారు? ఆయన నాయకత్వంలో పదేళ్లపాటు సంపాదించుకోవాల్సిందంతా సంపాదించుకున్నారు. ఒకనాడు సైకిల్ కూడా సరిగ్గా లేని వాళ్లు కార్లు కొనుక్కున్నారు. స్థలాలు కొనుకున్నారు. విల్లాలు కొనుక్కున్నవారున్నారు. ఇంకేం కావాలి...ఎల్లప్పుడు మాకే పదవులు కావలంటే ఎలా?

బిఆర్ఎస్ నేతలు. జనం ఏమనుకుంటున్నారో వినడం లేదు...కార్యకర్తలు చెప్పింది వినిపించుకోవడం లేదు. ఆరోపణలకు భయపడిపోతున్నారు. విమర్శలకు లొంగిపోతున్నారు. అధికారంలో వున్నప్పుడు ఎంతో తెగువ చూపించారు. కాని ప్రతిపక్షంలోకి రాగానే భయపడిపోతున్నారు. బెంబెలెత్తిపోతున్నారు? ప్రతిపక్షంలో వున్నప్పుడే నాయకుడి ప్రతిభ తెలుస్తుంది. పని తనం తెలుస్తుంది. వారి అంకితభావం ఎంత గొప్పదో అర్థమౌతోంది. ఇప్పటికైనా బిఆర్ఎస్ నాయకులు తెలుసుకోవాల్సిన విషయాలు చాలా వున్నాయి. పరనిందా ఆత్మస్థుతి అంటే బిఆర్ఎస్ నాయకులకు తెలియక కాదు...అయినా నింద తమ మీద వుంచుకోలేక కేసిఆర్‌ను మీద తోసేసే ప్రయత్నం చేస్తున్నారు. అది తప్పు. ఎందుకంటే కేసిఆర్‌కు వున్నంత ఆత్మస్థైర్యం బిఆర్ఎస్ నాయకులకు లేదు. ఒకనాడు కేసిఆర్ ధైర్యమే వారికి రక్షగా వుంది. ఇప్పుడు కేసిఆర్ గుండె నిబ్బరం, బిఆర్ఎస్ నాయకుల్లో కనిపించడం లేదు. అందుకే బిఆర్ఎస్‌లో లుకలుకలు ఏర్పడుతున్నాయి. కేవలం కలవరపడుతున్న నేతల మూలంగానే బిఆర్ఎస్ ఓడిపోయింది. తెలంగాణ తెచ్చిన పార్టీ, పదేళ్లు పాలించిన పార్టీ, తెలంగాణలో వెలుగులు నింపిన బిఆర్ఎస్, ఓడిపోవడానికి ప్రధాన కారణం గత ఎమ్మెల్యేలే. కాంగ్రెస్ ప్రచారాన్ని నమ్మి నిండా మునిగారు. ప్రభుత్వాన్ని చేతిలో పెట్టేశారు. తాము చేసిన అభివృద్ధిని కూడా చెప్పుకోలేకపోయారు. సంపాదించుకున్న సొమ్మును ఖర్చు చేయడానికి ముందుకు రాలేదు. మూటలు విప్పలేదు. ఓడిపోతున్నామని ముందే నిర్ణయానికి వచ్చి, రూపాయి తీయలేదు. అసలు ఎలాంటి ఆర్థిక మూలాలు లేని కాంగ్రెస్ నాయకులు ఎలా గెలిచారు? ఎంతో ఆర్థిక స్థితిలో వున్న బిఆర్ఎస్ నాయకులు ఎందుకు ఓడిపోయారు? ఒక్కమాటలో చెప్పాలంటే గెలుస్తామన్న నమ్మకం వారిలో వారికి లేకనే నిండా మునిగారు. తెలంగాణను అష్టకష్టాలు పెట్టిన పార్టీయే కాంగ్రెస్ ఫార్టీ. తెచ్చుకున్న తెలంగాణను విఫల తెలంగాణ అని చిత్రీకరించే చంద్రబాబు కుట్రకు రాజకీయంగా సహకరించిందే రేవంత్‌రెడ్డి. మరి తెలంగాణ ఆత్మగౌవరాన్ని బిఆర్ఎస్ నాయకులు ఎందుకు ప్రచారం చేసుకోలేకపోయారు? అంటే ధరణి పేరుతో ఇష్టాను సారం అవకతవకలు చేశారు. భూములన్నీ కొల్లగొట్టారు. ఆర్థిక వనరులు సమీకరించుకున్నారు. తెలంగాణ ఉద్యమ కాలంలో భూములు అమ్ముకున్న వాళ్లు కూడా ఎంతో మంది వున్నారు. అందువల్ల వారు కోల్పోయిన ఆర్థిక స్థితిని సాధించుకోవాలనే కేసిఆర్ కోరుకున్నారు. కాని మాజీ ఎమ్మెల్యేలు అడ్డ దారులు తొక్కారు. ప్రజల భూములపై కన్నేశారు. అక్రమాలు చేశారు. అరాచకాలు చేశారు. పార్టీని భ్రష్టుపట్టించారు. పార్టీకోసం పని చేసింది తక్కువ. సంపాదనకు ఎగబడింది ఎక్కువ. అందుకే బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ప్రజలు ఓడించారు. అలాంటి వారిని కేసిఆర్ పక్కన పెడితే, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదే కాదు. అయినా తన పార్టీ నాయకుల మీద అవినీతి ముద్రలు వేయడం ఇష్టం లేక కేసిఆర్ వారికి మరోసారి అవకాశమిచ్చారు. ఆ కృతజ్ఞత లేకుండా నాయకులు పార్టీలు మారుతున్నారు.

అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ చేసిన అసత్య ప్రచారమే ఇప్పుడూ చేస్తోంది. అయినా బిఆర్ఎస్ నాయకులకు సోయి రావడం లేదు. అధికారాన్ని అడ్డం పెట్టుకొని అన్యాయాలు చేసినవాళ్లే ఎక్కువగా వున్నారు. వాళ్లంతా నోరు మూసుకుంటున్నారు. ఇక అంతో ఇంతో విజ్ఞులు, మేదావులు అనుకున్న బిఆర్ఎస్ నాయకులు కూడా కేసిఆర్ తప్పు చేశాడంటూ మాట్లాడుతున్నారు. గతంలో కాంగ్రెస్ నాయకులను కేసిఆర్ బిఆర్ఎస్‌లో కలుపుకోవడం తప్పు అని కారు పార్టీ నేతలు మాట్లాడుతున్నారు. తెలంగాణ పునర్నిర్మాణంకోసం రాజకీయ పునరేకీకరణ అవసరం. కాని కాంగ్రెస్‌కు ఆ అవసరంలేదు. కాంగ్రెస్‌కు ఒక్క తెలంగాణ రాజకీయమే కాదు..దేశమంతా కావాలి. కాని బిఆర్ఎస్‌కు మాత్రం తెలంగాణ ప్రయోజనాలే కావాలి. తెలంగాణ ప్రగతికోసమే పనిచేసేది. తెలంగాణ అభివృద్ధే బిఆర్ఎస్ ధ్యేయం. తెలంగాణ కోసం కొట్లాడాలంటే బిఆర్ఎస్‌కే సాధ్యం. తెలంగాణకు ఒక్క టిఎంసి నీళ్లు కావాలన్నా, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ, కర్నాకట కాంగ్రెస్ పార్టీ ముందు మోకరిల్లాలి. నీళ్ల కోసం కాంగ్రెస్ పోరాటం చేయదు. ఢిల్లీ పెద్దల ఆశీస్సులు ఎవరికి వుంటే వాళ్లకే మేలు జరుగుతుంది. కాని బిఆర్ఎస్ ఎంతదూరమైనా వెళుతుంది. తెలంగాణ ప్రయోజనాలు కాపాడుతుంది. కాంగ్రెస్‌కు ఆవవెసులుబాటు వుండదు. కేంద్ర పెద్దలు ఆ స్వేచ్ఛ ఇవ్వరు. ఇప్పటికైనా అర్థం చేసుకోండి. తెలంగాణ పల్లెలో ప్రజలు కాంగ్రెస్‌ను దుమ్మెత్తి పోస్తున్నారు. రైతులు కాంగ్రెస్‌నుశాపనార్థలు పెడుతున్నారు. వాటిని వినండి. అప్పుడైనా మీలో మార్పు వస్తుంది. ఏసి రూముల్లో కూర్చొని, యూట్యూబ్ చానళ్ల సొల్లు వింటూ, అదే నిజమని నమ్మకండి. ఇప్పటికే కారును నిండా ముంచారు. ఇంకా ముంచకండి. పిలవని పేరంటానికి వెళ్లినట్లు ఆంధ్రా మీడియా చానళ్లకు వెళ్లి వెర్రి వెంగళప్పలు కాకండి. పార్టీని మరీ భజారుకీడ్చకండి. తెలంగాణలో కారు బాగానే వుంది. బిఆర్ఎస్ ఎంతోబలంగా వుంది. పార్లమెంటు ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలుస్తుంది. కేసిఆర్ నాయకత్వమే శాశ్వతంగా వుంటుంది. కాంగ్రెస్ గూడు ఎప్పుడు చెదురుతుందో తెలియదు. దానిని నమ్ముకొని రాజకీయాలు చేస్తే తల్లి లాంటి పార్టీకి తీరని ద్రోహం చేసినట్లే, గెలిచే సీట్లను పొగట్టుకున్నట్లే.....

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999